

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 244 | పేజీలు 12 | వెల 4/- | గురువారం 21 ఆగష్టు 2025


# ఇన్నోవేషన్ హబ్‌గా ఏపీ



- అమరావతితో పాటు ఐదు చోట్ల ఆర్టీఐహెచ్ కేంద్రాలు
- సంపద పెంచి, సంక్షేమాన్ని అందిద్దాం
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఆర్టీఐహెచ్ ప్రారంభంలోనే ఇన్నోవేషన్ బిజినెస్ స్టార్టప్‌లకు రికార్డు స్థాయి రిజిస్ట్రేషన్లు
- 24 గంటల్లో 1,67,321 రిజిస్ట్రేషన్లతో గిన్నిస్ వరల్డ్ రికార్డు
- టెక్నాలజీ ద్వారా కొత్త ఉద్యోగ అవకాశాలు
- ప్రతి కుటుంబం పారిశ్రామిక వేత్తగా ఎదగాలి

ప్రజల సంక్షేమం, యువతకు అవకాశాలు, రాష్ట్ర అభివృద్ధి - ఇవే నా ప్రాథమిక లక్ష్యాలు. టెక్నాలజీ, ఇన్నోవేషన్ ద్వారా ప్రతి ఇంటి పారిశ్రామిక వేత్తగా అవ్వాలని నేను కోరుకుంటున్నాను. అందుకే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లాంటి కేంద్రాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తూ యువ పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా నిలబడుతున్నాం. మన ఆంధ్రప్రదేశ్ ఒక ఆవిష్కరణల కేంద్రంగా మారిపోతుంది, ఇది ప్రతి కుటుంబానికి కొత్త దారులు తెరుస్తుంది.

- సీఎం చంద్రబాబు నాయుడు





## పులివెందుల విజయంతో మార్పుకు నాంది

### - సీఎం చంద్రబాబు

- జడ్పీటీసీ ఉపఎన్నికల్లో టీడీపీ ఘన విజయం
- పులివెందుల కార్యకర్తలకు సీఎం అభినందనలు
- 164 సీట్లు వచ్చినా అహంకారం వద్దు.. బాధ్యత పెరిగింది: సీఎం
- వైసీపీ పాలన పాపాలే ఇప్పుడు శాపాలయ్యాయి
- ప్రజాస్వామ్యంలో మార్పుకు నాంది ఇది
- కార్యకర్తే నా శక్తి.. ఎప్పటికీ అండగా ఉంటా!

## నరేగా బకాయిలకు గ్రీన్ సిగ్నల్

### - గ్రామీణ కుటుంబాలకు ఊరట



- వైసీపీ తాళం వేసిన బిల్లులకు తాళం చెవులు తొలగించిన టీడీపీ
- 3.5 లక్షల పనులకు మళ్లీ ప్రాణం పోసిన చంద్రబాబు
- 23న కూలీల ఖాతాల్లోకి రూ.145 కోట్లు
- న్యాయం ఆలస్యమైనా... ఘనంగా వచ్చింది!
- ఎన్నో సంవత్సరాల నిరీక్షణకు ముగింపు
- రూ.329 కోట్ల బకాయిలు దశలవారీగా చెల్లింపు
- చంద్రబాబు సమీక్షలే మార్గాన్ని చూపాయి
- పాత చీకటి పాలనకు తెర.. న్యాయం మొదలైంది



## 2029లో ప్రతి అర్హుడికి ఇల్లు!

- 2 ఏళ్లలో 9 లక్షల గృహాల నిర్మాణం
- గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
- డిసెంబర్ కల్లా లక్ష టిడ్కో ఇళ్లు సిద్ధం
- పాత ప్రభుత్వ వైఫల్యాలపై నూతన దృష్టి
- గ్రామీణ, పట్టణాల కోసం స్పష్టమైన కార్యాచరణ
- 80 వేల నిలిచిన ఇళ్లు మళ్లీ ప్రారంభం
- రూ.87 కోట్లతో కేంద్ర నిధులకు మార్గం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి

ఎల్లో సింగం ఆధ్వర్యంలో

## మత్తుకు యువత చెక్ పెట్టాలి

### - డ్రగ్స్‌పై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన





**దుగ్గిరాల, ఆగష్టు 20(ఎల్లో సింగం):**

యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో "ప్రజానాడి" రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై దుగ్గిరాల, నిమ్మగడ్డ పౌండేషన్ వారి జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పటుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టత కల్పించారు.

ఈ కార్యక్రమంలో 'ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిక్సూచి' అని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు. అనంతరం ఎల్లో సింగం, ఎస్.కే రాజు కళ బృందాని పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు కళ బృందం, నవులూరు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఇన్నోవేషన్ హబ్‌గా ఏపీ

- స్టార్టప్‌లకు ఊపిరి పోసేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్
- అమరావతితో పాటు ఐదు చోట్ల ఆర్టీఐహెచ్ కేంద్రాలు
- సంపద పెంచి, సంక్షేమాన్ని అందిద్దాం
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఆర్టీఐహెచ్ ప్రారంభంలోనే ఇన్నోవేషన్ బిజినెస్ స్టార్టప్‌లకు రికార్డు స్థాయి రిజిస్ట్రేషన్లు
- 24 గంటల్లో 1,67,321 రిజిస్ట్రేషన్లతో గిన్నిస్ వరల్డ్ రికార్డు
- టెక్నాలజీ ద్వారా కొత్త ఉద్యోగ అవకాశాలు
- ప్రతి కుటుంబం పారిశ్రామిక వేత్తగా ఎదగాలి



**అమరావతి, ఆగస్టు 20(ఎల్లో సింగం):** ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణలకు కేంద్రంగా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. యువ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, స్టార్టప్‌లకు ఊతమిచ్చేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. అమరావతితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఐదు చోట్ల ఇన్నోవేషన్ కేంద్రాలను హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో ఏర్పాటు చేసినట్టు వివరించారు. బుధవారం మంగళగిరిలోని మయూరి టెక్ పార్కులో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్‌తో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రతన్ టాటా ఆలోచనలను సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నాం. రతన్ టాటా నిరాడంబరత, దేశానికి చేసిన సేవ అందరికీ ఆదర్శం. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించటం ఓ చారిత్రాత్మక సమయం. గివ్ బ్యాక్ టు ది సొసైటీ అనే విధానాన్ని రతన్ టాటా అవలంభించారు. రతన్ టాటా ఆలోచనల్ని భవిష్యత్ తరానికి అందించాలన్న లక్ష్యంతోనే ఇన్నోవేషన్ హబ్‌లను ప్రారంభించాం. విజయవాడ, విశాఖ, తిరుపతి, అనంతపురంలోనూ దీనికి అనుబంధంగా కేంద్రాలు పనిచేస్తాయి. ఏపీలోని 175 నియోజకవర్గాల్లో ఇన్నోవేషన్ కేంద్రాలు ఉండాలని నిర్ణయించాం. యువతకు ఉన్న వినూత్న ఆలోచనల్ని క్రోడీకరించి ప్రోత్సహించేలా ఈ ఇన్నోవేషన్ హబ్ పని చేస్తుంది. యువపారిశ్రామిక వేత్తలు అవకాశాలను వాడుకోండి. టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయన్న అంశాన్ని నేను విశ్వసించను. ఏపీ పారిశ్రామికవేత్తలు గ్లోబల్ కమ్యూనిటికీ సేవలందించేలా ఎదగాలని కోరుకుంటున్నా. అగ్రిటెక్ లో ఇన్నోవేషన్ కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. వ్యవసాయం, విద్య, వైద్యం, రక్షణ, ఇలా అనేక రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి.” అని సీఎం వివరించారు.

### ఇంటికో పారిశ్రామిక వేత్త

“ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామిక వేత్త రావాలనేదే నా నినాదం. ఈ లక్ష్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లు పనిచేస్తాయి. సరైన ప్రభుత్వ విధానాలు అవలంభిస్తే ఆదాయం, సంపద వస్తుంది. భవిష్యత్ అంతా ఐటీ రంగానిదేనని నాడు గుర్తించాను. దేశంలో ఎవరూ చేయనంతగా ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేశాం. సంపద సృష్టి జరగాలంటే ఆర్థిక వృద్ధి అవసరం. గత 10 ఏళ్లలో 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నాం. అప్పుడు సంపద మరింతగా పెరుగుతుంది. ఈ అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలి. దీని కోసం రాష్ట్రాన్ని, అమరావతి సహా వివిధ ప్రాంతాలను సిద్ధం చేస్తున్నాం. ప్రాంతాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రచించాం. అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశాన్ని దేవుడు నాకిచ్చాడు. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇక విప్లవాత్మక అంశాలుగా మారబోతున్నాయి. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి అంతర్జాతీయ ప్రమాణాలు సాధింటంలో మన పరిశ్రమలు మెరుగైన ఫలితాలు సాధించాలి. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనలు, ఎకో సిస్టం ఉంటేనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తులు అందించగలం. దీంట్లో భాగంగానే అమరావతి నగరం క్వాంటం కంప్యూటింగ్ హబ్ గా అభివృద్ధి చెందుతుంది. క్వాంటం కంప్యూటింగ్ ద్వారా రియల్ టైమ్ డేటాను విశ్లేషించి క్షేత్రస్థాయిలో అమలు చేస్తాం.” అని చంద్రబాబు చెప్పారు.

### సంపద ఫుల్... సంక్షేమం డబుల్

మరింత సంపద సృష్టించాలి. అప్పుడు ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది... సంక్షేమం చేయవచ్చు. కమ్యూనిజం, కేపటలిజం ఏమీ ఉండదు. టూరిజమే ఉంటుంది. టూరిజం కూడా అత్యధిక ఉపాధి కల్పించే రంగం. ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేయడమే లక్ష్యం. ఒక వైపు సందప సృష్టిస్తూనే.. పేదల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. పీ4 కింద పేదరికాన్ని రూపుమాపేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఓవైపు సంపద సృష్టి.. మరోవైపు పేదల జీవన ప్రమాణాల్ని మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని మారుస్తాం. ప్రజల జీవన ప్రమాణాలను పెంచటమే లక్ష్యం. 704 పౌర సర్వీసులు వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రజలకు అందుతున్నాయి. డేటా లేక్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమాచారం, పౌరసేవలు ఇలా అన్నిటినీ అనుసంధానం చేశాం. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం డిజినెర్వ్ సెంటర్ ప్రాజెక్టులోనూ టాటాతో కలిసి పనిచేస్తున్నాం. ప్రస్తుతం కుప్పంలో అమలు అవుతోంది. దీనికి సంజీవని అని పేరు పెట్టాం. సంజీవని ద్వారా ప్రపంచంలో ఉన్న వైద్య చికిత్సల టెక్నాలజీని ఒక చోటకు తెచ్చి రాష్ట్రంలోని అందరి ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నది మా లక్ష్యం. అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ.. స్టార్టప్‌లకు ఎన్నో అవకాశాలున్నాయి. ఇన్నోవేషన్ కేంద్రాల ద్వారా ఆరోగ్యం, డిఫెన్సు, వ్యవసాయం ఇలా వేర్వేరు రంగాల్లో పరిష్కారాలకు అవకాశాలున్నాయి. ఇన్నోవేషన్ హబ్‌ల ద్వారా స్థానిక, ప్రాంతీయ, దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో అంశాలకు పరిష్కారం దొరుకుతుంది. ఎన్నో ఆలోచనల సమాహారంగా ఈ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మారుతుందని ఆశిస్తున్న. సీఎం చంద్రబాబు తన దార్శనికతతో కొద్ది సమయంలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు రూపం ఇచ్చారు.” అని చెప్పారు.

### రికార్డుల స్థాయిలో రిజిస్ట్రేషన్లు

ఏపీలో ఇన్నోవేషన్, బిజినెస్ స్టార్టప్‌ల కోసం రికార్డు స్థాయిలో 1,67,321 రిజిస్ట్రేషన్లు జరిగాయి. 24 గంటల్లో ఈ స్థాయి రిజిస్ట్రేషన్లు జరగటంపై ఏపీ ఇన్నోవేషన్ సొసైటీకి గిన్నిస్ వరల్డ్ రికార్డు నమోదైంది. గిన్నిస్ వరల్డ్ రికార్డును ఆ సంస్థ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు అందచేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా మయూరి టెక్ పార్క్ ప్రాంగణంలో వివిధ స్టార్టప్ కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించిన స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. రతన్ టాటా ఇన్నోవేన్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు నారా లోకేష్ , నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కల్యాణి, అమర్ రాజా బ్యాటరీస్ చైర్మన్ గల్లా జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# నరేగా బకాయిలకు గ్రీన్ సిగ్నల్

## - గ్రామీణ కుటుంబాలకు ఊరట

- వైసీపీ తాళం వేసిన బిల్లులకు తాళం చెవులు తొలగించిన టీడీపీ
- 3.5 లక్షల పనులకు మళ్లీ ప్రాణం పోసిన చంద్రబాబు
- 23న కూలీల ఖాతాల్లోకి రూ.145 కోట్లు
- న్యాయం ఆలస్యమైనా... ఘనంగా వచ్చింది!
- ఎన్నో సంవత్సరాల నిరీక్షణకు ముగింపు
- రూ.329 కోట్ల బకాయిలు దశలవారీగా చెల్లింపు
- చంద్రబాబు సమీక్షలే మార్గాన్ని చూపాయి
- పాత చీకటి పాలనకు తెర.. న్యాయం మొదలైంది



**అమరావతి, ఆగస్ట్ 20(ఎల్లో సింగం):**

2014-19 మధ్య కాలంలో జరిగిన నరేగా పనులకు బిల్లుల చెల్లింపు విషయంలో కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన నరేగా పనులకు బిల్లులు చెల్లించలేదు. బిల్లులు ఇవ్వకుండా వర్కులను క్లోజ్ చేసింది. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిపై ప్రత్యేక శద్ద పెట్టింది. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో సిఎం చంద్రబాబు ఈ విషయంపై పలు మార్లు చర్చించి నిధుల చెల్లింపులకు ఉన్న అడ్డంకులను తొలగించారు. ఇందులో భాగంగా వైసీపీ ప్రభుత్వం క్లోజ్ చేసిన 3,54,177 పనులు ప్రస్తుతం ఆన్ గోయింగ్ వర్కులుగా మార్పుచేశారు. కేంద్రం ఇచ్చిన ఈ వెసులుబాటుతో పనులు చేసిన వారికి బిల్లులు చెల్లింపు చేయడం ద్వారా న్యాయం చేసే అవకాశం ఏర్పడింది. ఈ ప్రక్రియపై సిఎం చంద్రబాబు సచివాలయంలో బుధవారం మరో సారి సమీక్ష చేశారు. మొత్తం రూ.179.38 కోట్ల బిల్లుల చెల్లింపునకు సంబంధించి 5.54 లక్షల పనులను ఆన్ గోయింగ్ వర్కులుగా నమోదు చేశారు. దీనికి సంబంధించి కసరత్తు పూర్తి చేసిన పంచాయతీ రాజ్ శాఖ రూ.179 కోట్లకు గాను రూ.145 కోట్లను ప్రస్తుతం అప్లోడ్ చేసింది. ఈమొత్తానికి సంబంధించి ఆర్థిక శాఖ ఎన్ఐసికి నిధులు విడుదల చేసింది. పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లు, గ్రామస్తుల అకౌంట్లలో 23వ తేదీన ఈ మొత్తం నిధులు జమకానున్నాయి. మిగిలిన మొత్తానికి సంబంధించి పలు సాకేంతిక కారణాలతో చెల్లింపు ప్రక్రియ నిలిచింది. అవసరమైన ఎస్టిమేషన్ లేకపోవడం, ఖర్చు చూపకపోవడం, ఆ పనిచేసిన ప్రాంతాలు పట్టణ ప్రాంతంలో విలీనం కావడం వంటి కారణాలతో ఆయా పనుల బిల్లుల చెల్లింపు ప్రక్రియ పెండింగ్‌లో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గత ప్రభుత్వం కొన్ని బిల్లులకు నిధులు ఇవ్వకుండానే చెల్లించనట్లు రిపోర్టుల్లో చూపింది. ఈ కారణంగా వాటికి అవసరమైన చెల్లింపులు జరపడానికి సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వీటిపైనా కసరత్తు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వైసీపీ చెల్లించకుండా నిలిపివేసిన మొత్తం రూ.329 కోట్ల నరేగా బిల్లుల చెల్లింపును ప్రభుత్వం దశలా వారిగా చెల్లింపులు చేపట్టింది. ఇందులో భాగంగా 23వ తేదీ జరిపే రూ.145 కోట్ల చెల్లింపులతో కలిపి ఇప్పటి వరకు మొత్తం రూ.250 కోట్లను చెల్లించినట్లు అవుతుంది. గ్రామాల్లో చిన్న చిన్న పనులు చేసి బిల్లుల కోసం ఎదురుచూస్తున్న వారి కష్టాలకు ముగింపు పలికినట్లు అయ్యింది. వేలమంది ఈ చెల్లింపుల ద్వారా ఆర్థిక వెసులబాటు పొందనున్నారు. బిల్లుల చెల్లింపుపై ఏడాది కాలంగా ప్రత్యేక శ్రద్దతో ముఖ్యమంత్రి రెగ్యులర్‌గా సమీక్షించి ఈ సమస్యను పరిష్కరించారు.

# 2029లో ప్రతి అర్హుడికి ఇల్లు!

- 2 ఏళ్లలో 9 లక్షల గృహాల నిర్మాణం
- గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్ధసారధి
- డిసెంబర్ కల్లా లక్ష టిడ్కో ఇళ్లు సిద్ధం
- పాత ప్రభుత్వ వైఫల్యాలపై నూతన దృష్టి
- గ్రామీణ, పట్టణాల కోసం స్పష్టమైన కార్యాచరణ
- 80 వేల నిలిచిన ఇళ్లు మళ్లీ ప్రారంభం
- రూ.87 కోట్లతో కేంద్ర నిధులకు మార్గం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి




**అమరావతి, ఆగస్ట్ 20(ఎల్లో సింగం):**

రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలు అందరికీ 2029 కల్లా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా కొలుసు పార్థసారధి తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణ కార్యక్రమాలు, ప్రగతిలో ఉన్న గృహ నిర్మాణాల పురోగతి, భవిష్యత్ ప్రణాళికలు తదితర అంశాలపై రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడు సమగ్రంగా సమీక్షించి పలు ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 2.81 లక్షల గృహాలను పూర్తి చేయడం జరిగిందని, వచ్చే నెల 15 కల్లా 3.00 లక్షల గృహాలను పూర్తి చేసి సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. వీటితో పాటు పి.ఎం.ఏ.వై.-2 లో భాగంగా అర్బన్ లో మంజూరు చేయబడిన 40 వేల గృహాలకు మంజూరు ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందన్నారు. వీటితో పాటు మరో 2.00 లక్షల గృహాలు అంటే గృహా నిర్మాణ శాఖకు చెందిన మరో లక్ష ఇళ్లు, మరో లక్ష టిడ్కో గృహాలను సంక్రాతికల్లా అందజేయాలనే నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. ఇవి కాక పి.ఎం.ఏ.వై.-1.0 లో ఉన్న మరో 5 లక్షల గృహా నిర్మాణాలను రెండో సంవత్సరం పూర్తయ్యేలోపు పూర్తి చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ విధంగా రెండేళ్ల కాలంలో దాదాపు 9.00 లక్షల గృహాలను పూర్తి చేసి లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని మంత్రి కొలుసు తెలిపారు.

పి.ఎం.ఏ.వై.-2.0 నిబంధనలను కేంద్రం సవరించడం వల్ల ఇకపై కేవలం అర్బన్ (యు.ఎల్.బి.) ప్రాంతాల్లోనే ఈ పథకం క్రింద గృహాలను మంజూరు చేయడం జరుగుతుందని, అర్బన్ డవలెప్మెంట్ అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో రూరల్ పథకం క్రింద గృహాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్టంలోని అర్హులైన నిరుపేదలకు ఇంకా ఎన్ని గృహాలను నిర్మించాలనే అంశంపై గృహా నిర్మాణ శాఖ సర్వే చేయగా దాదాపు 6.00 లక్షల గృహాలు అవసరం అనే విషయాన్ని గుర్తించడం జరిగిందన్నారు. అయితే ఆర్.టి.జి.ఎస్. అంచనాలను కూడా పరిగణలోకి తీసుకుని ఖచ్చితంగా ఎన్ని గృహాలు నిర్మించాలనే విషయాన్ని అంచనావేసి రూరల్ హౌసింగ్ పథకం క్రింద గృహాలను నిర్మించాలని ముఖ్యమంత్రి అదేశించినట్లు మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు నివాస స్థలం ఇచ్చే అంశంపై రెవిన్యూ శాఖ అధికారులతో కలసి సర్వేచేయనున్నామన్నారు.

ఎన్.టి.ఆర్. హౌసింగ్ పథకం క్రింద గత ప్రభుత్వం ఎటు వంటి బకాయిలు చెల్లించలేదని, వాటిని ఇప్పుడు చెల్లించాలని ఆర్థిక శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన అవకతవకల ఆర్థిక విదానాల వల్ల దాదాపు రూ.3,000 కోట్ల కేంద్ర నిధులను డైవర్టు చేయడం జరిగిందని, అందులో దాదాపు రూ.900 కోట్లను ఇప్పటికే తమ ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖకు విడుదల చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. హౌసింగ్ లేఅవుట్లలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పథకం క్రింద మౌలిక వసతుల కల్పనకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. పి.ఎం.ఏ.వై. రూరల్ లో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.87 కోట్లను ప్రభుత్వం విడుదల చేయనున్నదని, తద్వారా కేంద్రం నుండి రూ.350 కోట్లు వచ్చే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ప్రత్యేకించి నెల్లూరు జిల్లాలో రాక్రీట్ సంస్థ పై విజిలెన్సు నివేదిక ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని, ఆ నివేదిక ఆధారంగా ఆ సంస్థపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అదే విధంగా ఆ సంస్థలు మధ్య వదిలేసి పోయిన దాదాపు 80 వేల గృహాలను కేంద్ర, రాష్ట్ర నిధులు దాదాపు రూ.800 కోట్లతో పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

**డిశంబరు కల్లా మరో లక్ష టిడ్కో గృహా నిర్మాణాలు పూర్తి..**

అనంతరం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ డిశంబరు కల్లా మరో లక్ష టిడ్కో గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే టిడ్కో ప్రాజెక్టు క్రింద దాదాపు 83,072 ఇళ్లను పూర్తి చేయడం జరిగిందని, అయితే వీటిలో 2014-19 మధ్య కాలంలోనే దాదాపు 75 వేల ఇళ్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలినవి వచ్చే ఏడాది మార్చి 31కల్లా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం టిడ్కో గృహాలను 2.61 లక్షలకు కుదించిందని, వాటిని ముందుగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ టిడ్కో ప్రాజెక్టు పూర్తి చేయడానికి దాదాపు రూ.6,500 కోట్ల మేర నిధులు కావాల్సి ఉందన్నారు.

2014-19 మధ్య కాలంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా టిడ్కో గృహ నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. మూడు కేటగిరిల్లో దాదాపు 7.00 లక్షల గృహాలు నిర్మించేందుకు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటిలో 5.00 లక్షల గృహాలకు అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ తీసుకోవడం జరిగిందన్నారు. వాటిలో 4.54 లక్షల గృహాలకు టెండర్లు పిలవలడం జరిగిందని, 3.13 లక్షల గృహాలు గ్రౌండ్ చేయడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం ఆ గృహా నిర్మాణాలను పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం టిడ్కో గృహాల పై గృహా రుణాలు తీసుకుని ఇ.ఎం.ఐ.లు కట్టకపోవడం వల్ల లబ్దిదారులకు నోటీసులు రావడం జరుచున్నదన్నారు. ఇందుకై తమ ప్రభుత్వం రూ.140 కోట్లు ఇ.ఎం.ఐ. రూపేణా కట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం దాదాపు రూ.4,282 కోట్లు బకాయిలను కాంట్రాక్టర్లకు చెల్లించలేదని మంత్రి నారాయణ తెలిపారు.

# పులివెందుల విజయంతో మార్పుకు నాంది: సీఎం





- జడ్పీటీసీ ఉపఎన్నికల్లో టీడీపీ ఘన విజయం
- పులివెందుల కార్యకర్తలకు సీఎం అభినందనలు
- 164 సీట్లు వచ్చినా అహంకారం వద్దు.. బాధ్యత పెరిగింది: సీఎం
- వైసీపీ పాలన పాపాలే ఇప్పుడు శాపాలయ్యాయి
- ప్రజాస్వామ్యంలో మార్పుకు నాంది ఇది
- కార్యకర్తే నా శక్తి.. ఎప్పటికీ అండగా ఉంటా!

**అమరావతి, ఆగస్ట్ 20(ఎల్లో సింగం):**

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో ఘన విజయాన్ని నమోదు చేసిన టీడీపీ అభ్యర్థులు లతా రెడ్డి, ముద్దు కృష్ణారెడ్డిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ విజయం పార్టీకి రాబోయే రాజకీయ పోరాటాల్లో ఉత్తేజాన్ని ఇస్తుందని వ్యాఖ్యానించారు. ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని వారికి మార్గదర్శకత్వం అందించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఈ ఉపఎన్నికల ఫలితాలు ప్రజలలో టీడీపీ పట్ల పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. "ఇది మొదటి గెలుపు మాత్రమే, రాబోయే గెలుపులకు శుభారంభం అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయడంతోనే ఈ విజయాన్ని సాధించగలిగాం. మీ అందరినీ హృదయపూర్వకంగా అభినందిస్తున్నా, అని సీఎం తెలిపారు.

వైసీపీ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని సీఎం స్పష్టం చేశారు. "వైసీపీ అరాచక పాలన, రౌడీయిజం, ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో నాశనమవుతోంది. జగన్మోహన్ రెడ్డి పాలన పాపాలే ఇప్పుడు వైసీపీకి శాపాలుగా మారాయి. ఇదే కారణంగా వారిని ప్రజలు తిరస్కరిస్తున్నారు," అని విమర్శించారు.

గతంలో కడపలో ఎమ్మెల్సీ గెలిచాం, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గెలిచాం, ఇప్పుడు జడ్పీటీసీ ఉపఎన్నికల్లోనూ గెలిచాం. ఇది తాత్కాలిక విజయమేగాక, స్థిరమైన మార్పుకు సూచిక. వచ్చే అన్ని ఎన్నికలలో మనం గెలవాలి. అందుకు అంతా ఐక్యతగా పనిచేయాలి. పార్టీ కార్యకర్తల భద్రత నా బాధ్యత. అరాచకానికి తావులేదు. ఎవరు భయపడక్కర్లేదు," అని చంద్రబాబు స్పష్టం చేశారు.

164 అసెంబ్లీ సీట్లు వచ్చిన తర్వాత అహంకారం వచ్చిపట్టకూడదని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నదే నిజమైన నాయకత్వమని ఆయన హెచ్చరించారు. "గెలుపు మనకు బాధ్యత పెంచుతుంది. ప్రజల సమస్యలు అర్థరాత్రి వచ్చినా స్పందించే నాయకులు కావాలి. కార్యకర్తలెవరి సమస్యలైనా వెంటనే పరిష్కరించాలి," అని నేతలకు సూచించారు.

మనం ఢీ అంటే ఢీ అంటాం... కానీ అది ప్రజాస్వామ్య మార్గంలోనే ఉండాలి. ఎక్కడా అహంకారం లేకుండా, ఐక్యంగా ముందుకు సాగాలి, అని చంద్రబాబు తేల్చిచెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, సేవా రాజకీయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఈ సమావేశంలో మంత్రులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, సవిత, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆదినారాయణ రెడ్డి, పుత్తా చైతన్య రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, పులివెందుల టీడీపీ ఇంఛార్జ్ బీటెక్ రవి, జమ్మలమడుగు ఎమ్మెల్యే భూపేష్ రెడ్డి, బద్వేల్ నేత రితేష్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చామర్తి జగన్మోహన్ రాజు, కడప పార్లమెంట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, డీసీఎమ్ఎస్ ఛైర్మన్ జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా రంగానికి సంపూర్ణ మద్దతు

- సంక్షోభాలను అవకాశంగా మార్చుదాం!
- రాష్ట్రం ఆక్వా రంగాన్ని వృద్ధి పరుస్తోంది: మంత్రి నారా లోకేష్
- రష్యా, యూరోపియన్ మార్కెట్లపై ప్రత్యేక దృష్టి అవసరం
- పవర్ టారిఫ్‌లు తగ్గింపు పై చర్చ, రైతులకు ఊరట
- ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ సమీక్ష సమావేశం
- దేశీయ రొయ్య వినియోగం పెంపుకు చర్యలు అవసరం: మంత్రి అచ్చెన్నాయుడు
- ఆక్వా రంగానికి ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చే దిశగా కృషి
- కేంద్రానికి సంక్షోభ పరిష్కార నివేదిక త్వరలో సమర్పణ
- ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో మంత్రి నారా లోకేష్




**ఉండవల్లి, ఆగష్టు 20(ఎల్లో సింగం) :**

రాష్ట్రంలో ఆక్వా రంగానికి అన్ని విధాల అండగా నిలుస్తామని, సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుందామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమెరికా ప్రతీకార సుంకాల నేపథ్యంలో రాష్ట్రంలో ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్, వ్యవసాయ, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. ఈ భేటీలో ఆక్వా ఎగుమతి దారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు, రైతులు, ఫీడ్ కంపెనీ, హేచరీస్ యజమానులు, అధికారులు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారం కోసం సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వేలాది మంది ఆక్వారంగంపై ఆధారపడి ఉన్నారు. ఈ రంగం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. ఇప్పటికే ఆక్వా ఎగుమతులపై అమెరికా 25శాతం సుంకాలను విధించింది. మరో 25 శాతం సుంకాలు పెంచే ప్రమాదం కూడా పొంచి ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆక్వా ఇండస్ట్రీ కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషిచేద్దాం. ఇటీవల ఢిల్లీ పర్యటనలోనూ ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర పెద్దలకు వివరించడం జరిగింది. రష్యా, యూరోపియన్ యూనియన్ మార్కెట్ పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఉత్పత్తి వ్యయం తగ్గించడంతో పాటు పవర్ టారిఫ్ లపైనా చర్చించాల్సిన అవసరం ఉంది. సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుందామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఈ అంశంపై ప్రత్యేక దృష్టిసారించారని అన్నారు.

**దేశీయంగా రొయ్య వినియోగం పెంచేందుకు చర్యలు!**

వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. కేవలం విదేశీ ఎగుమతులపైనే ఆధారపడకుండా దేశీయంగా రొయ్య వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యామ్నాయంగా ఇతర దేశాల మార్కెట్ పైనా దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. ఆర్మీ మెనూలోనూ రొయ్యని చేర్చే విషయంపై కేంద్రంతో చర్చిస్తామన్నారు.

**ఆక్వా రంగానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీడ్ కంపెనీలతో మాట్లాడి ధరలు తగ్గేలా కృషిచేసినందుకు ఆక్వా రైతులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సంక్షోభం నుంచి గట్టేక్కేందుకు ఆక్వా రంగానికి ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సమావేశంలో పాల్గొన్న ఆక్వా ఎగుమతి దారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు కోరారు. పవర్ సబ్సీడీ త్వరగా అమలుచేయాలని రైతులు అభిప్రాయపడ్డారు. ఫీడ్ ధర, ఇతర పన్నులపైనా సమావేశంలో చర్చించారు.

**త్వరలోనే కేంద్రానికి నివేదిక**

ప్రస్తుతం ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని అధిగమించేందుకు సమావేశంలో చర్చించిన అంశాలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలపై త్వరలోనే కేంద్రానికి నివేదిస్తామని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ తెలిపారు.

ఈ సమావేశంలో ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి, ఏహెచ్, డీడీ అండ్ ఫిషరీస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్, ఇతర ఉన్నతాధికారులతో పాటు ఆక్వా ఎగుమతి దారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు, రైతులు, ఫీడ్ కంపెనీ, హేచరీస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తితో మహిళలకు ఆర్థిక వెసులబాటు

**- ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో మహిళల్లో ఆనందం**

**- సీఎంకు మహిళా లోకం జేజేలు : మంత్రి సవిత**

**- విజయవాడ బస్టేషన్ నుంచి ఉండవల్లి వరకు బస్సులో మంత్రి సవిత ప్రయాణం**

విజయవాడ, :ఎల్లో సింగం ప్రతినిధి:
స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంతో మహిళల్లో ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత తెలిపారు. విజయవాడలోని బుధవారం పండిట్ నెహ్రూ బస్టేషన్ లో స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంపై మహిళల అభిప్రాయాలను మంత్రి ఎస్. సవిత అడిగి తెలుసుకున్నారు. విజయవాడ నుంచి అమరావతి వెళ్లే ఆర్టీసీ బస్సులో మహిళా ప్రయాణికులతో పయనించి, ఉండవల్లిలో దిగారు. ఈ సందర్భంగా వారితో మంత్రి ముచ్చటించారు. ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో కలిగిన లాభాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించారు. తల్లికి వందనం, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక వల్ల ఎంతో మేలు కలుగుతోందని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్ వల్ల రూ.5లకే టిఫిన్, భోజనం వస్తోందని, ఈ పథకం వల్ల కూలీలు, పేదలకు ఎంతో మేలు కలుగుతోందంటూ సీఎం చంద్రబాబుకు మహిళలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ, విజయవాడ బస్టేషన్ నుంచి అమరావతి వెళ్లే బస్సులో ఉండవల్లి వరకు మంత్రి ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి మహిళా ప్రయాణికులతో ప్రభుత్వ పథకాల గురించి, స్త్రీ శక్తి పథకం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలను గౌరవించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఆకాశంలో సగం అవనిలో సగం అంటూ మహిళలు కూటమి పాలనలో స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించటం ఆనందంగా ఉందన్నారు. బస్ స్టేషన్ లో అవ్వని, అమ్మనీ, ఎవ్వరిని పలకరించినా ఆనందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కు జేజేలు పలుకుతూ, హృదయ పూర్వకంగా అభినందనలను అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రారంభించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం వల్ల మహిళలు ఎంతో ఆనందంతో బస్సుల్లో ప్రయాణించడం చూస్తుంటే ఎంతో ఆనందంగా కల్గుతుందన్నారు. సూపర్ సిక్స్ లో ఇప్పటికే ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాలను అమలు చేయడం జరుగిందని, పెన్షన్ లను అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాముఖ్యత ఇచ్చిన వ్యక్తి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని అన్నారు. మహిళలు ఆర్థికంగానిలదొక్కుకోవాలనే ఉద్దేశ్యంతో ఆస్తి హక్కు కల్పించారన్నారు. తదనంతరం మహిళలు ఆర్థికంగానిలదొక్కుకోవాలనే



ఉద్దేశ్యంతో ఆస్తి హక్కు కల్పించారన్నారు. తదనంతరం అదే ఒరవడిని కొనసాగిస్తూ వచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు రిజర్వేషన్లు కల్పించారన్నారు. గత ప్రభుత్వం ధరలను పెంచి పేదవాడిని పలు ఇబ్బందులకుగురిచేసిందన్నారు. మా ప్రభుత్వం పేద వారికి బాసటగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుకు పోవాలనే ఉద్దేశ్యంతో వారికి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. స్త్రీ శక్తికి ఎదురులేదని వారు ఆర్థికంగా స్థిరపడే విధంగా వారికి అవకాశాలు కల్పిస్తామన్నారు. మహిళలకు అవకాశలిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నార న్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు నెలకు కనీసం రూ. 3,000 వరకు ప్రయాణ ఖర్చు ఆదా అవటంతోపాటు ఏడాదికి రూ. 36,000 ప్రయాణ ఖర్చు కలిసి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం కొరకు కృషి చేస్తోందన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా 5 రూపాయలకే భోజనం, టిఫిన్ అందిస్తున్నామన్నారు.

# అనంతలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కు శ్రీకారం

**- వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**- ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణ సిద్ధం**

**- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

అనంతపురం, ఎల్లో సింగం ప్రతినిధి:
అనంతపురంలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కు శ్రీకారం చుట్టారు. బుధవారం మంగళగిరిలో మయూరి టెక్ పార్కు నందు ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను, రాష్ట్ర వ్యాప్తంగా 5 రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ (%=ు×ు%) లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, అనంతపురము జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్ పాల్గొన్నారు. అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతి, విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, అనంతపురములలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ స్పోక్ లను మంగళగిరి నుంచి వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కుటుంబానికో పారిశ్రామికవేత్త నినాదం సాకారంలో భాగంగా రాష్ట్రవ్యాప్త గ్రిడ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ స్టార్టప్ ఇన్నోవేషన్ స్పోక్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రోజు ఈ %=ు×ు% కేంద్రం నందు రియల్ ఎస్టేట్ చేసే వారు భూమి కొనుగోలు చేసే వారు పట్టాలు సక్రమంగా ఉన్నాయో లేదో అని పరిశీలించుకొనే విదంగా యాప్, బయో ఫర్టిలైజర్ వంటివి చేయడం, చిన్న పెద్ద బిజినెస్ చేయుటకు మానవ ఇంటరాక్షన్ లేకుండా ఎఐ అనుసంధానంతో ఒక ఏజెంట్ లా తయారు చేయడం తదితర స్టార్ట్ అప్ లను ఎలాంటి ఆర్థిక స్తోమత లేని వారు కూడా చేయడం ఎంతగానో స్పూర్తిదాయకంగా ఉందని, వినూత్నమైన



కొత్త కొత్త ఆలోచన లు రాష్ట్రంలో ఉన్న యువతకు ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తించి ఆంధ్రప్రదేశ్ ను ఇన్నోవేషన్ హబ్ గా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కలలు సాకారం చేయడానికి మొదలు అయిందని తెలిపారు. జిల్లాలో నాలెడ్జి పార్టనర్ గా సెంట్రల్ యూనివర్సిటీ జేఎన్టీయూ లు ఉన్నాయని,ఈ ఇన్నోవేషన్ హబ్ కు డైరెక్టర్ గా జిల్లా కలెక్టర్ తరపున జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఉన్నారని తెలిపారు. జిల్లాలో వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలు ఉన్నాయని, అనంతపురము, కర్నూలు ఉమ్మడి జిల్లాలలో ఉన్న విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ నందు వివిధ సంస్థలు, స్టార్టప్స్, పరిశ్రమల ప్రతినిధులు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి వారి నుండి వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి జి.రవిశంకర్ రెడ్డి, జె.ఎస్.డబ్ల్యు గ్రూప్ ప్రతినిధి ఎం.పసుపాలక్, రైమండ్ గ్రూప్ ప్రతినిధి నవీన్ శర్మ, భారత్ ఫోర్జ్ యోగేష్ ఇనాంధర్, అల్ట్రాటెక్ ప్రతినిధి గోపాల్ రెడ్డి, అర్జస్ స్టీల్స్ ప్రతినిధి నరేందర్, షిప్లాన్ డ్రగ్స్ ప్రతినిధి చౌదరి, ఫ్యాప్సి అసోషియేషన్ శేషాంజనేయులు, ఫ్యాప్సియా నాగరాజు, అటల్ ఇంకుబేషన్ డా.చంద్రమౌళి, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, తహసీల్దార్ హరికుమార్, ఆర్.అండ్.బి డిఈ రాజగోపాల్, బాల కాటమయ్య పాల్గొన్నారు.

# శ్రీకాంత్ తల్లి అభ్యర్థన మేరకే సిఫార్సు లెటర్

**- నా సిఫారసు లెటర్ కు పెరోల్ రాలేదు**

**- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే**

గూడూరు, ఆగస్ట్20ఎల్లో సింగం ప్రతినిధి:
జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న శ్రీకాంత్ తల్లి ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో చేసుకున్న అభ్యర్థన మేరకే గూడూరు నియోజకవర్గ శాసన స భ్యుడుగా పెరోల్ కు సిఫార్సు లెటర్ ఇచ్చానని అయితే నా లెటర్ తో శ్రీకాంత్ కు పెరోల్ మంజూరు కాలేదని గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ పేర్కొన్నారు. కొద్దిరోజుల నుండి పత్రికల్లోనూ మీడియాలోనూ కొద్దిరోజుల నుండిపత్రికల్లోనూమీడియాలోనూశ్రీకాంత్



ఫెరోల్ మంజూరు కావడానికి ఇద్దరు టిడిపి ఎమ్మెల్యేలు సిఫారసు చేశారనే వార్తలొస్తున్నాయని ముఖ్యంగా సాక్షి మీడియాలో తన ఫోటోతో పాటు తాను ఇచ్చినట్లుగా రాస్తున్నారని వాటిలో వాస్తవం లేదని చెప్పడానికే పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశానన్నారు. అయితే జూలై 16వ తేదీన నా లెటర్ నా సిఫార్సు లెటర్ ను హెూం శాఖ నుండి శ్రీకాంత్ పెరోల్ కు అర్హుడు కాదనే కారణంతో తిరస్కరించడం జరిగిందన్నారు. ఫెరోల్ వచ్చిన విధానం సక్రమ కాదని తెలిసిన వెంటనే ఆగస్టు 12వ తేదీన ఫెరోల్ ను రద్దుచేసి శ్రీకాంత్ ను అదుపులోకి తీసుకొని జైలుకు పంపామన్నారు.గత ప్రభుత్వంలో నలుగురు ఎమ్మెల్యేలు శ్రీకాంత్ పెరోల్ కు సిఫార్సులేటర్లు ఇచ్చారని వాటితో 30 రోజులకు పెరోల్ మంజూరైనా మరో 15 రోజులు పొడిగించిన సందర్భాలు ఉన్నాయని వాటిని ప్రస్తావించకుండా ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలకు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా సాక్షి మీడియా ప్రచురించడం సరికాదన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర నాయకులు భాస్కర్ రెడ్డి, గూడూరు పట్టణ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు వెంకటేశ్వరరాజు, డివిఎంసి సభ్యులు పెంచలయ్య, నాయకులు వైయస్సార్, దువ్వూరు రవీంద్ర రెడ్డి, కోటారెడ్డి, చంద్రమౌళి, వాటంబేడు శివకుమార్, పల్లి కోటేశ్వరరావు తదితరులున్నారు.

# మంత్రి ఫరూక్ తో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ

**- వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజ ప్రయోజనానికి ఉపయోగపడే విధంగా చర్యలు.**

**- వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి, ఆస్తుల పరిరక్షణ, ముస్లిం ల సంక్షేమం పై చర్చ.**

**-రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్‌డెవలప్మెంట్ సెంటర్ ల ఏర్పాటుపై విస్తృతచర్చ.**



రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రివర్యులు నశ్యం మొహమ్మద్ ఫరూక్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తాడేపల్లి లోని మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురూ వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ముస్లిం లకు సంక్షేమ కార్యక్రమాలపై సవివరంగా చర్చించారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం ల సమాజ భవిష్యత్తుకు మూలస్తంభాలని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజ ప్రయోజనానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముస్లిం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ల ఏర్పాటు ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మహిళలకు వృత్తి ఆధారిత శిక్షణ ఇవ్వడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అబ్దుల్ అజీజ్ తెలిపారు. ముస్లిం విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, నూతన విద్య పథకాన్ని తీసుకువచ్చి వారిలో సమర్థత ను పెంచాలని సూచించారు. అన్నిటికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఫరూక్ వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి కోసం, ముస్లిం ల సంక్షేమం కోసం అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. వక్ఫ్ బోర్డ్ భవిష్యత్తు, మైనారిటీల కు విద్యా ఉపాధి రంగాల్లో అవకాశాలు సృష్టించే దిశగా ముందుకు సాగుదామని భరోసా కల్పించారు.

# మడకశిర చెరువులకు నీరందించేలా చర్యలు తీసుకోవాలి...

**- రైతులు, ప్రజలకు సాగు, తాగునీటి సమస్యలు ఉండకూడదు...**

**- ఇరిగేషన్ అధికారులకు ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆదేశం**

మడకశిర :ఎల్లో సింగం ప్రతినిధి:
మడకశిర నియోజకవర్గ చెరువులకు మొదటగా నిరందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని హంద్రీ-నీవా అధికారులను హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి, మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు ఆదేశించారు. అనంతపురంలో ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ లో హంద్రీ-నీవా అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఇరిగేషన్ అధికారులు హాజరై మడకశిర నియోజకవర్గ నీటి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అధికారులతో మాట్లాడుతూ.....ప్రతి ఏటా కృష్ణా జలాలు గొల్లపల్లి రిజర్వాయర్ నుండి హంద్రీనీవా కాలువల ద్వారా చిట్ట చివరన ఉన్న మడకశిర నియోజకవర్గానికి చేరుకోలేక నియోజకవర్గంలోని రైతులు, ప్రజలు సాగు, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది మొదటగా చిట్ట చివర ఉన్న మడకశిర వైపు నుండి కృష్ణా జలాలను చెరువులకు చేరవేయడానికి తగిన చర్యలు చేపట్టాలి. ముఖ్యమంత్రి చంద్రబాబుగారు మడకశిర నియోజకవర్గంలోని కే.గుండుమల గ్రామానికి విచ్చేసినప్పుడు హంద్రీనీవా బైపాస్ కాలువను నిర్మాణం చేపడతామని, రోళ్ల మండలం రత్నగిరి వద్ద, గుడిబండ మండలం రాళ్లపల్లి వద్ద రిజర్వాయర్లను నిర్మిస్తామని....అంతేకాకుండా మడకశిర నుంచి రొళ్ల, అగళి మరియు గుడిబండ, అమరాపురం మండలాలకు నిర్మించిన కాలువలను వెడల్పు చేసి త్వరితగతిన ప్రతి చెరువుకి నీరు చేరేలా చర్యలు చేపడతామని వాగ్దానం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇప్పటికే సంబంధిత అధికారులతో అంచనాలను సిద్ధం చేసి ముఖ్యమంత్రి కార్యాలయంలో ఇచ్చాం. వాటిని త్వరలోనే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి పనులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తాం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి త్వరలోనే హంద్రీనీవా జలాలు విడుదల చేసి, చెరువులకు అందించే అంశాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకునేందుకు త్వరలోనే ఐ.ఎ.బి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో హంద్రీనీవా ఎస్.ఈ(సూపరింటెండెంట్ ఇంజినీరు) శ్రీ స్వరూప్, 56,57,58 ప్యాకేజిలకు సంబందించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిఇలు, ఏఇలు, కుంచిటిగ, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, ఐదు మండలాల సింగిల్ విండో అధ్యక్షులు, జడ్పీటీసీలు, పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# అవసరమైన మేరకే పంటలకు ఎరువులను వాడాలి

**- ప్రకృతి వ్యవసాయం సాగుని అలవాటు చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



అనంతపురం, ఎల్లో సింగం ప్రతినిధి:
అవసరమైన మేరకే పంటలకు ఎరువులను ఉపయోగించాలని, అధికంగా వాడరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, అక్కడ ఈపాస్ మిషన్ పనితీరుని, ఎరువుల పంపిణీ ఎలా జరుగుతోందని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎరువులను పరిశీలించి ఏ రకమైన ఎరువులు ఇక్కడ అందుబాటులో ఉంచారు, తదితర వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా ఎక్కువ ఎందుకు తీసుకుంటున్నారు, ఏఏ పంటలను సాగు చేశారు అని అడిగారు. రైతులు మాట్లాడుతూ డీసీఎంఎస్ లో తక్కువ ధరకి సబ్సిడీతో ఎరువులను అందిస్తున్నారని, బయట ఎక్కువ ధర తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని, తగినంత మేరకే ఎరువులను పంటలకు వేయాలన్నారు. ఏఏ పంటలను సాగు చేశారు అని అడిగారు. రైతులు మాట్లాడుతూ డీసీఎంఎస్ లో తక్కువ ధరకి సబ్సిడీతో ఎరువులను అందిస్తున్నారని, బయట ఎక్కువ ధర తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని, తగినంత మేరకే ఎరువులను పంటలకు వేయాలన్నారు.అవసరమైనంత మేరకే రైతులు ఎరువులను తీసుకెళ్లాలన్నారు. ప్రకృతి వ్యవసాయం సాగుని అలవాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం కింద వ్యవసాయం చేస్తే ఎరువుల అవసరం ఉండదని తెలిపారు. ఈ సీజన్లో ప్రకృతి వ్యవసాయం సాగుపై దృష్టి పెట్టాలని, ప్రకృతి వ్యవసాయం సాగుని పలు దఫాలుగా మరింత ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ లో ఎంతమంది రైతుల యూరియా కావాలని అడిగారు, ఏ రకమైన ఎరువులను అందిస్తున్నారు, తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులకు సబ్సిడీ ఎరువులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ వసంతబాబు, అగ్రికల్చర్ జెడి ఉమామహేశ్వరమ్మ, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ఎడిఏ యల్లప్ప, డీసీఎంఎస్ సేల్స్ అధికారి విజయ్, ఏఓ శ్రావణ్ కుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## గరుగుబిల్లి కోపరేటివ్ సొసైటీ సభ్యుల ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గరుగుబిల్లి మండలంలో బుధవారం నాడు గరుగుబిల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్, డైరెక్టర్ ల ప్రమాణ స్వీకార మహోత్సవములో ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ %డ% కురుపాం శాసనసభ్యురాలు శ్రీమతి తోయక జగదీశ్వరి గారు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గారి సమక్షంలో పిఎసిఎస్ అధికారులు చైర్మన్, డైరెక్టర్ లతో ప్రమాణం చేయించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి రైతులకు ప్రభుత్వానికి వారధిగా వ్యవసాయ పరపతి సంఘం పనిచేయాలని కోరారు. అలాగే సీజనల్ వారిగా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులుతో పాటు ప్రధానంగా పెట్టుబడి రుణాలు అందించి ఆదుకోవాలని సూచించారు. గరుగుబిల్లి పిఎసిఎస్ చైర్ పర్సన్ గా పెద్దింటి పూర్ణచంద్రరావు, డైరెక్టర్లుగా బంకపల్లి రామరావు, కలమటి అరుణ్ కుమార్ ప్రమాణం చేశారు. ఎమ్మెల్యే గారు చైర్ పర్సన్, డైరెక్టర్స్ కి పుష్పగుచ్చం ఇచ్చి శాలువ కప్పి సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, కొప్పల వెలమ రాష్ట్ర డైరెక్టర్ అక్కేన మధుసూధన రావు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు మరడన తవిటినాయుడు, మర్రాపు పురుషోత్తం నాయుడు, రాష్ట్ర డైరెక్టర్ గొట్టాపు వెంకట్ నాయుడు, నాయకులు ద్వారపురెడ్డి సత్యనారాయణ, అంబటి రాంబాబు, నారాయణస్వామి నాయుడు, జనసేన నాయకులు శివ నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అర్హులైన నేతన్నలకు ముద్ర రుణాలు

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత డిసెంబర్ నాటికి 70 శాతం మేర లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలి
- నూతన చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేయండి
- మరింత ఆకర్షణీయంగా ఆప్కోలు
- చేనేత దుస్తుల అమ్మకాలపై అలసత్వం చూపొద్దు
- సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయండి
- నేతన్న సంక్షేమ పథకాలపై సక్సెస్ మీట్ లు నిర్వహించండి
- చేనేత, జౌళి శాఖ సమీక్షలో మంత్రి సవిత

మంగళగిరి/అమరావతి :ఎల్లో సింగం ప్రతినిధి:

అర్హులైన నేతన్నలందరికీ సకాలంలో ముద్ర రుణాలు అందజేయాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఫలాలు అందజేసేలా గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచాలని, ముఖ్యంగా నూతన డిజైన్లతో తయారు చేసిన చేనేత దుస్తులపై సోషల్ మీడియా ద్వారా వినియోగదారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. మంగళగిరిలో చేనేత, జౌళి శాఖ కమిషనరేట్ లో బుధవారం ఆ శాఖాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొన్నారు. కమిషనర్ రేఖారాణి చేనేత, జౌళి శాఖలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వన్ డిస్ట్రిక్ %-% వన్ ప్రొడెక్ట్ కింద రాష్ట్ర వ్యాప్తంగా 36 ఉత్పత్తులు గుర్తించినట్లు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వన్ డిస్ట్రిక్ %-% వన్ ప్రొడక్ట్ గా కింద జిల్లాలో మరిన్ని ఉత్పత్తులను ఎంపిక చేయాలని సూచించారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన ఓడీ ఓపీ అవార్డుల్లో 9 అవార్డుల ఏపీకి రావడం ఆనందకరమంటూ అభినందించారు. వచ్చే ఏడాది మరిన్ని అవార్డులు వచ్చేలా కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రంలో క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 93 వేల చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, మరమగ్గం కలిగిన 11,488 కుటుంబాలకు 500 యూనిట్లు అందజేస్తున్నామన్నారు. చేనేతలకు ఇచ్చే ఉచిత విద్యుత్ పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.

**నూతన సంఘాలు ఏర్పాటు చేయండి...**

రాష్ట్రంలో చేనేత సహకార సంఘాల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమవుతోందని మంత్రి సవిత వెల్లడించారు. నూతన సహకార సంఘాల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సహకార సంఘాల ఏర్పాటులో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నూతన సహకార సంఘాల ఏర్పాటుపై తరుచూ సమీక్షలు చేయాలని కమిషనర్ రేఖారాణిని మంత్రి సవిత ఆదేశించారు. డిసెంబర్ లోగా 70 శాతం మేర ముద్ర రుణాలివ్వాలి...2025-26లో ముద్ర రుణాలు ఎంతమందికి ఇచ్చినట్లు మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. అర్హులైన నేతన్నలందరికీ ముద్ర రుణాల సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు తమ పరిధిలో ఉన్న బ్యాంకర్లతో చర్చించి, రుణాల మంజూరు ఆలస్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి నిర్దేశించిన లక్ష్యంలో 70 శాతం మేర ముద్ర రుణాలు అందించాలని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సవిత తెలిపారు.

**ఆప్కో అమ్మకాలు పెంచండి...**

రాష్ట్రంలో ఉన్న 92 ఆప్కో షో రూమ్ ల ద్వారా అమ్మకాలు మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు. ఆప్కో షో రూమ్ ల ద్వారా గతేడాది 35.60 కోట్ల అమ్మకాలు జరిగాయన్నారు. ఈ ఏడాది అమ్మకాలు మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కస్టమర్లకు వేగవంతమైన సేవలు అందించాలని, షో



రూమ్ లను ఆకర్షించేలా తీర్చిదిద్దాలని వేగవంతమైన సేవలు అందించాలని, షో రూమ్ లను ఆకర్షించేలా తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు. నూతన డిజైన్లతో రూపొందించిన దుస్తులను షో రూమ్ ల్లో ప్రదర్శనగా పెట్టాలన్నారు. ముఖ్యంగా ఈ కామర్స్ ద్వారా అమ్మకాలు పెంచాలన్నారు. చేనేత దుస్తుల సోషల్ మీడియా ద్వారా చేనేత దుస్తులపై విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఎయిర్ పోర్టుల్లో ఉన్న ఆప్కో షో రూమ్ ల్లో చేనేత దుస్తులతో పాటు హస్త కళా రూపాలను కూడా అమ్మకానికి పెట్టాలని మంత్రి సవిత ఆదేశించారు.

**సక్సెస్ మీట్ లు నిర్వహించండి...**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత చేనేతల సంక్షేమానికి, అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాల గురించి సక్సెస్ మీట్ లు నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు. చేనేతలకు 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్లు ఇస్తున్నామన్నారు. ఇటీవల ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. త్రిఫ్ట్ ఫండ్ నిధులు కూడా మంజూరు చేశామన్నారు. 5 శాతం మేర జీఎస్టీ మినహాయింపుపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్లస్టర్లు, టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేతన్న భరోసా పథకం పేరుతో చేనేత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం అందజేయాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు. ఈ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఇందుకోసం గ్రామ స్థాయిలో సక్సెస్ మీట్ లు నిర్వహించాలని చేనేత, జౌళి శాఖాధికారులకు మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, వివిధ జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకం.. సూపర్ సక్సెస్

- మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు పథకం భారం కాదు బాధ్యత
- ఈ 6 రోజుల్లో 65 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు
- మరో రెండు సంవత్సరాల లోగా రాష్ట్రంలోని పల్లెవెలుగు బస్సులు సైతం ఏసీ బస్సులుగా మార్పు
- పథకం తీరుతెన్నులపై సద్విమర్శలకు ఆహ్వానం
- బస్సుల్లో సీసీ కెమెరాలు, బాడీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నాము.
- మహిళా ప్రయాణీకుల భద్రత పరంగా రాజీ పడే ప్రసక్తే లేదు.
- తిరుమల కు కూడా ఫ్రీబస్సుపై ఆలోచన చేస్తున్నాము
- ప్రభుత్వానికి కార్మికులు, ప్రయాణీకులు రెండు కళ్లు వంటి వారు. మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, రవాణా, యువజన మరియు క్రీడాశాఖామాత్యులు

కూటమి ప్రభుత్వం మహిళామూర్తులకు సూపర్ సిక్స్ పథకం లో భాగంగా అందించిన మరో కానుక స్త్రీ శక్తి సూపర్ సక్సెస్ అయిందని రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. స్త్రీ శక్తి పథకం సక్సెస్ సందర్భంగా పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏపీఎస్ ఆర్టీసీ అధికారులతో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఒక్కోక్కటి ఒక్కో విశిష్టత కలిగి ఉన్నాయని, వాటిలో మహిళామూర్తులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే స్త్రీ శక్తి పథకం విజయవంతం కావడం అభినందనీయమన్నారు. ఉచిత బస్సు పథకం అమలుకు ముందు పక్క రాష్ట్రాల్లో పథకం అమలు తీరును అధ్యాయనం చేసిన తరువాతనే మన రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మహిళలకు ఉచిత బస్సు పథకమని ఇందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. పథకం అమలు తీరులో చిన్న చిన్న లోటుపాట్లు సహజమని, ఒడిదుడుకులను తట్టుకుని సద్విమర్శలను పరినణలోకి తీసుకుని పథకంను విజయవంతం చేయడంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి ఎంతో ఉందన్నాం స్త్రీ శక్తి పథకం అమలు ప్రభుత్వానికి భారం కాదని, బాధ్యత అని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నింటిలో స్త్రీ శక్తి పథకం టాప్ లో ఉంటుందన్నారు. ఈ ఆరు రోజుల్లో 65 లక్షల మందికి పైగా మహిళలు ఫ్రీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. ఈ మేరకు ఆర్టీసీకి ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుందన్నారు. ఫ్రీ బస్సు పథకం ప్రారంభానికి ముందే బస్ స్టేషన్లు, బస్ షెల్టర్లలలో రద్దీకి అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. దీంతో సమస్యలు ఉత్పన్నమవ్వలేదని వివరించారు. స్త్రీ శక్తి పథకం విజయానికి ఆర్టీసీ సిబ్బంది టీమ్ వర్క్ అద్భుతమన్నారు. మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చిత్తశుద్ధితో పథకంను అమలు చేస్తున్నామని, ఇకపై కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పథకంను నిర్విఘ్నంగా అమలు చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ఫ్రీ బస్సు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందించే యోచనలో ఉన్నామని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ప్రతి బస్సులో సీసీ కెమెరాలు, కండెక్టర్ల కు బాడీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు ఆర్టీసీని బలోపేతం చేస్తాం. పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఆర్టీసీ పరిపుష్టికి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆర్టీసీ స్థలాలను లీజుకు ఇచ్చి ఆదాయం సమకూర్చుకుంటామని, కార్గో సేవలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత బస్సులో సీసీ కెమెరాలు, కండెక్టర్ల కు బాడీ



కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు ఆర్టీసీని బలోపేతం చేస్తాం. పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఆర్టీసీ పరిపుష్టికి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆర్టీసీ స్థలాలను లీజుకు ఇచ్చి ఆదాయం సమకూర్చుకుంటామని, కార్గో సేవలను సమర్థ వంతంగా నిర్వహి స్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రయాణీకుల రద్దీకి అవసరమైన కొత్త బస్సులను కొనుగోలు చేయలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం త్వరలో 750 ఎలక్ట్రికల్ బస్సులు తీసుకురానుందని, మరో నాలుగేళ్లలో 2500కు పైగా నూతన బస్సులను కొనుగోలు చేయనున్నామని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసే బస్సులన్నీ ఎలక్ట్రికల్ బస్సులే అని వివరించారు. దాంతో రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా పల్లె వెలుగు బస్సులు సైతం ఏసీ బస్సులే ఉంటాయని చెప్పారు. కొండ(ఘాట్ రోడ్) ప్రాంతాల్లో సైతం ఫ్రీ బస్సు అమలు చేస్తున్నామని, రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, మరో వారం రోజుల్లో ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. తిరుమలకు కూడా ఫ్రీ బస్సు అమలుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు. అలాగే సాంకేతిక సమస్యలను పరిష్కరించి అతి త్వరలోనే తిరుమలకు ఫ్రీ బస్సు పై అనుకూల ప్రకటన వస్తుందన్నారు. ఆర్టీసీకి ప్రయాణీకులు, సిబ్బంది రెండు కళ్లు వంటి వారని, వారి సంక్షేమం, రక్షణ బాధ్యతల్లో వెనక్కు తగ్గేది లేదన్నారు. ముఖ్యంగా మహిళల రక్షణ విషయం రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అతి త్వరలో కండెక్టర్ పోస్ట్ లు భర్తీ చేస్తామని హామి ఇచ్చారు. ఉచిత బస్సు పథకం ఆర్టీసీ సంస్థలోని దాదాపు 75 శాతం బస్సుల్లో వర్తిస్తుందన్నారు. మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక వెసులుబాటును పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్డులో కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర





**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**
పార్వతీపురం పట్టణంలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. బైపాస్ రోడ్ లో సాయిబాబా గుడి వద్ద సి సి కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డులలోను మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పురపాలక సంఘంలో అన్ని వార్డుల్లోనూ మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని అన్నారు. ప్రజల విన్నవిస్తున్న సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధికి బాటలు వేస్తూ, సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. షిరిడి సాయిబాబా మందిరంలోకి ఇటీవల వర్షం నీరు చేరిందని, ఈ విషయాన్ని తనకు తెలియడంతో వెంటనే ఈ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. వర్షపు నీరు వరహాల గడ్డలోకి వెళ్లే విధంగా కాలువ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో నిల్వ ఉన్న వర్షపు నీరు బయటకు పోయేందుకు తగు అలాగే పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో నిల్వ ఉన్న వర్షపు నీరు బయటకు పోయేందుకు తగు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సాయిబాబా ఆలయాన్ని సందర్శించి సాయిబాబాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్స్,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రగిరి నియోజకవర్గంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

- **సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**
- **కష్టకాలంలో మా కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిపిన బాధితులు.**



**తిరుపతి ఆగస్టు 20/ఎల్లో సింగం**
తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి రామచంద్రాపురం యర్రావారిపాలెం మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయ నిధి ద్వారా సుమారు 19 లక్షల 47వేల 083 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కష్టకాలంలో మా కుటుంబాన్ని ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెయిన్ కాలువకు గండ్లు పుడ్చలని మనవి



**నందిగామ ఎల్లో సింగం**
మున్సిపాలిటీ పరిధిలో నందిగామ నెహ్రూ నగర్ లోని సబ్ స్టేషన్ పరిధిలో గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలు కారణంగా ఆ ప్రాంతంలోనీ మెయిన్ కాలువకు గండ్లు పడి మురుగు నీరు అధికంగా చేరి దుర్వాసన విపరీతంగా ఉంది..! ఆ కాలనీ వాసులు స్థానిక డీసీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ కి పరిస్తితిని వివరించారు..! రాటకొండ చంద్రశేఖర్ ఏ ఇ లు,డి ఇ లు %ఖూ% ప్రెసిడెంట్లు తో చర్చించి కాలువను సందర్శించారు..! శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు..! ఈ కార్యక్రమంలో డీసీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్,ఏ.ఇ లు డి.ఇ లు, మరియు చిరుమామిళ్ళ సుబ్బారావు మన్నెం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ జి టిలకు స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు

**సీతంపేట ఆగస్ట్ 20(ఎల్లో సింగం)**
స్థానిక ఐటిడిఏ పరిధిలో పని చేస్తున్న ఎస్ జి టిఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పదిమందికి స్కూల్ అసిస్టెంట్స్ గా ప్రమోషన్లో ఇచ్చినట్లు గిరిజన సంక్షేమ శాఖ డిడి అన్నదొర ప్రకటనలోతెలిపారు. 8మందికి స్కూల్ అసిస్టెంట్లు గా ఇద్దరికిఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎంలుగా ఉద్యోగ పదోన్నతి కల్పించినట్లు తెలిపారు.

# రైతులకు మెరుగైన సహాయ సహకారాలు అందించాలి....

- **రైతు సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘాలు పనిచేయాలి..**
- **అనంతపురంజిల్లా ఏడీసీసీ బ్యాంకు రివ్యూ మీటింగులో ఎం.ఎస్.రాజు వ్యాఖ్య**



**అనంతపురం :ఎల్లో సింగం**
ఉమ్మడి అనంతపురంజిల్లా వ్యవసాయ అభివృద్ధి సహకార బ్యాంకు(ఏడీసీబీ) ద్వారా రైతులకు మెరుగైన రీతిలో సహాయ సహకారాలు అందించాలని ఏడీసీబీ అధికారులను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు ఆదేశించారు. ఏడీసీబీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన రివ్యూ మీటింగులో పాల్గొన్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అధికారులను ఉద్దేశించి రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార బ్యాంకులు సేవలందించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబుగారు, కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, ఈ దిశగా సహకార బ్యాంకు అధికారులు కూడా పనిచేయాలని తెలిపారు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు, బ్యాంకు లోన్లు వగైరా అన్ని విషయాల్లోనూ అధికారులు తోడ్పాటునందించాలని సూచించారు. రైతులు ఎవరూ సహకార బ్యాంకుల సహకారం లభించడం లేదనే మాట చెప్పకుండా చూసుకోవాలని తెలిపారు. మడకశిర నియోజకవర్గంలో రైతులు సహకార బ్యాంకుల వల్ల అభివృద్ధిలోకి రావాలని, రైతుల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం సింగిల్ విండో చైర్మన్లు, సహకార బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బంగారు కుటుంబాలకు 'మార్గదర్శి' గా కమిషనర్ ఎన్.మౌర్య




**తిరుపతి ఆగస్టు 20, (ఎల్లో సింగం)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట ్టిన పి4 కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఏడు బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని ఆదర్శంగా నిలిచారు. పేదలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిలపాలని ఉద్దేశ్యంతో చేపట్టిన పి4 కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య భాగస్వాములై నిరుపేదలైన ఏడు కుటుంబాలకు అండగా నిలబడుతున్నారు. బుధవారం ఆ కుటుంబ సభ్యులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి వివరాలు తెలుసుకుని చలించిపోయారు. ఓ చిన్నారికి తండ్రి, తల్లి లేకపోవడం తెలుసుకుని, మీ కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు లేని చిన్నారికి విద్యను, తండ్రి లేని ఇద్దరు పిల్లలకు, తండ్రి లేని మరో బాలికకు విద్యను, అందిస్తానని హామీ ఇచ్చారు. ఇల్లు లేని ఓ కుటుంబానికి ఇల్లు ఇప్పిస్తానని, జీవనోపాధి కోసం ఒకరికి తోపు బండి, కిరాణా షాపు పెట్టుకునేందుకు తను ఆర్థికంగా సాయం అందించేందుకు కమిషనర్ ఎన్.మౌర్య అంగీకరించారు. ఇందుకు బంగారు కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశారు. నగరంలోని పేదలను (బంగారు కుటుంబాలు) ఏదో విధంగా సాయం చేసేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

# నందిగామలో ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభం

## రైతన్నల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం కృషి..





**నందిగామ, ఆగస్టు 20, ఎల్లో సింగం:** రైతుల యోగక్షేమం కోసం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ (డీసీఎంఎస్) ఆధ్వర్యంలో నందిగామలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ బండి రామకృష్ణ గారితో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులు, రైతు నేతలు, స్థానిక నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ , "రైతన్న బాగుంటేనే సమాజం బాగుంటుంది. పట్టెడన్నం పెట్టే రైతన్న శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం. రైతుల సంక్షేమం కోసం ఆధునిక, సేంద్రియ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోంది," అని అన్నారు. ఈ ఎరువుల విక్రయ కేంద్రం రైతులకు నాణ్యమైన ఎరువులను సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకొచ్చి, వారి ఉత్పాదకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ, "ఈ విక్రయ కేంద్రం ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, సరైన ధరలకు అందేలా చర్యలు తీసుకుంటాం. రైతులకు సాంకేతిక సలహాలు, నీటి మరియు నేల పరీక్షలను ఉచితంగా అందించడం ద్వారా సమతుల వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాం," అని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రైతులకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తూ, సూక్ష్మసేద్యం, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక సాగు పద్ధతులను ప్రోత్సహిస్తోందని సౌమ్య వివరించారు. "మునుపటి ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసింది. కానీ, కూటమి ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలుస్తూ, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తోంది," అని ఆమె పేర్కొన్నారు.ఈ ఎరువుల విక్రయ కేంద్రం ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులతో పాటు, సాంకేతిక సహాయం, శిక్షణ కార్యక్రమాలు అందించడం ద్వారా నందిగామ ప్రాంతంలో వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ఈ కేంద్రం దోహద పడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం రైతులకు కొత్త ఆశలను రేకెత్తించింది, మరియు కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చేస్తున్న కృషిని స్థానికులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో రైతన్నలు, స్థానిక రైతులు, రైతు నేతలు, కూటమి నాయకులు, సహకార సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని, ఈ కేంద్రం రైతులకు ఎంతగానో ఉపయోగపడు తుందని అభిప్రాయపడ్డారు.

# ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..

## రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం





**రంపచోడవరం ఆగస్టు 20 ఎల్లో సింగం ప్రతినిధి):** బుధవారం మారేడుమిల్లి మండలం దేవరపల్లి గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్టు అధికారి ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. ముందుగా ఎంతమంది విద్యార్థులు ఉన్నది, ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతిరోజు ఆశ్రమ పాఠశాల చుట్టుపక్కల ఎప్పటికప్పుడు దోమలు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఒకటికి రెండుసార్లు విద్యను బోధించాలని ఆయన అన్నారు. ప్రభుత్వం నిబంధన ప్రకారం విద్యార్థులకు సంబంధించిన మెనూను పక్కాగా అమలు చేయాలని ఆయన అన్నారు. పాలు, గుడ్లు, కోడి మాంసం, కూరగాయలు, నిత్యవసర సరుకులు వెండర్లు ఏ విధంగా సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. కొంతమంది విద్యార్థులు ఇండ్లకు వెళ్లి రాణి విద్యార్థులను ఒక వారం లోపు తిరిగి పాఠశాలకు ఉపాధ్యాయులు తీసుకురాని ఎడల శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పాఠశాలకు ఉపాధ్యాయులు తీసుకురాని ఎడల శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట ప్రధానోపాధ్యాయులు డొక్కులూరీ నాగేశ్వరరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెద్దగెద్దాడ మండల పరిషత్ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది, ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది ముందుగా ఆరా తీశారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం మధ్యాహ్న భోజన పథకం పక్కగా అమలు చేయాలని ఆయన అన్నారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందినది లేనిది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు.

# నాలుగు సంవత్సరాలుగా తన సొంత గూటికీ చేరుకోలేని మహిళా

## ప్రాణహాని బెదిరింపులు మరియు దాడి ఘటనపై ఫిర్యాదు.



**కుప్పం ఆగస్టు 20/ (ఎల్లో సింగం)** వాణియంబాడి నుండి నా ఇల్లు వెళ్తూ ఉండగా, మైకన్నన్, అతని భార్య అముధా మరియు సులోచన నన్ను వెంబడించి ఆపి దాడి చేశారు.అముధా నాతో అసభ్యంగా ప్రవర్తించి, దుర్భాషలాడింది. సులోచన నన్ను పట్టుకుని కింద పడేసి కర్రతో కొట్టి తీవ్ర గాయాలు చేసింది. మైకన్నన్ నన్ను తల జుట్టు పట్టుకొని లాగి, కడుపులో తన్నుతూ చంపేస్తానని బెదిరించాడు. ఆ ఘటన తరువాత నేను వాణియంబాడి ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు రోజులపాటు ఇన్‌పేషెంట్‌గా చికిత్స పొందాను. తిమ్మంపేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు మైకన్నన్, అముధా, తిరుమల్ మరియు సులోచనపై ఎలాంటి యఫ్ఐఆర్ నమోదు కాలేదు. పైగా వారు నన్ను ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలని, లేకపోతే నిన్ను నీ కుటుంబంతో సహా అంతం చేస్తామని మళ్లీ బెదిరించారు.02-06-2022 ఉదయం 8:00 గంటలకు నేను ద్విచక్ర వాహనంపై వెళ్తున్నప్పుడు, మైకన్నన్ దాదాపు 3 కిలోమీటర్ల పాటు నన్ను వెంబడించి, రోడ్డుపై అడ్డగించి మళ్లీ ప్రాణహాని హెచ్చరికలు చేశాడు. "నిన్ను చంపకుండా వదలను" అని బహిరంగంగా బెదిరించాడు. అముధా, సులోచన కారణమని రికార్డు చేయబడాలని మనవి. నా సోదరుడు శక్తివేలను అరణ్యంలో తెలియని మృతదేహంగా పడేశారని కూడా తెలుపుతున్నాను. నన్ను కూడా అదే విధంగా హత్య చేసేందుకు ప్రయత్నిస్తరేమో అనే భయంతో.కాబట్టి, దయచేసి వీరిపై తగిన చర్యలు తీసుకొని, నా ప్రాణ రక్షణ కోసం తగు భద్రత కల్పించవలసిందిగా మనవి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు మంజుల చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచనల మేరకు తాసిల్దార్ సమక్షంలో తగు రక్షణ కల్పించి తమ ఇంటికి సురక్షితంగా చేర్చాలని హామీ ఇచ్చారు కలెక్టర్ ఆదేశాని ఉల్లంఘించి ఆమెపై ఎలాంటి ఆమెపై ఎలాంటి అగ్రైత్యాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోబడును చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు

# స్వామిత్వా పథకంతో గ్రామ సమస్యల పరిష్కారం

**- సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ"**

**- రంగన్నగూడెంలో స్వామిత్వా పథకంపై ప్రజా ప్రతినిధులతో గ్రామ సభ నిర్వహించిన అధికారులు**



బాపులపాడుఎల్లో సింగం

బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో స్వామిత్వ పథకంపై ఈరోజు మధ్యాహ్నం గ్రామ ప్రజా ప్రతినిధులతో గ్రామ సభ నిర్వహించి పథకం యొక్క లక్ష్యాలను గ్రామ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి పి.కృష్ణకాంత్ మాట్లాడుతూ భారతదేశ జనాభాలో 50% కంటే ఎక్కువమంది గ్రామీణ ప్రాంతాల్లో నివశిస్తున్నారని ఈ ప్రజలకు వారి ఇళ్ళ యాజమాన్య రికార్డులు లేవని బ్రిటీష్ కాలం నుండి గ్రామాల్లో వ్యవసాయ భూమి రికార్డులు నిర్వహించ బడుతున్నాయని, కాని ఇళ్ళ రికార్డులు లేని, ఫలితంగా చాలా ఇళ్ళకు ఆస్తి పత్రాలు లేవని ఈ సమస్యను పరిష్కరించటానికి రాష్ట్ర ప్రభుత్వం స్వామిత్వ పథకాన్ని ప్రవేశ పెట్టిందని, ఈ పథకంలో రెవిన్యూ సర్వే అధికారులు, సిబ్బంది ముందుగా ఆయా గ్రామాల హద్దులు గుర్తిస్తారని, తరువాత చెరువులు, పాఠశాలలు, రహదారులు, పార్కులు, దేవాలయాలు, అంగన్వాడి కేంద్రాలు సర్వే చేస్తారని, తద్వారా ప్రభుత్వ ఆస్తులపై స్పష్టత వస్తుందని, అనంతరం ప్రజల స్థిరాస్తుల హద్దులు గుర్తించి ధృవీకరణ పత్రాలు జారీ చేస్తారని వివరించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గత వై.సి.పి. ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్థంగా సాగిన రీసర్వే స్వామిత్వ సర్వేను కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందని ఎంపిక చేసిన గ్రామాల్లో ఈ ప్రక్రియ చురుగ్గా సాగుతోందని, ఇది పూర్తయిన తరువాత గ్రామీణ ప్రజల ఆస్తులకు వ్యక్తిగతంగా ధృవపత్రాలు అందజేయటం జరుగుతుందని,ధృవపత్రాలు అందజేయటం జరుగుతుందని, దీనివలన భవిష్యత్తులో తమ ఆస్తులకు సంబంధించి బ్యాంకు రుణాలు, రిజిస్ట్రేషన్లకు ఇబ్బందులు తొలగిపోతాయని, పంచాయితీ స్థాయిలో పన్నులు విధానంలో మెరుగుదల కూడా వస్తుందని గ్రామంలోని గ్రామ పంచాయితీ, పి.ఎ.సి.ఎస్., ఎం.పి.సి.ఎస్, కమ్యూనిటీ హాళ్ళను ప్రత్యేకంగా సర్వే చేసి వాటికి ఎల్.పి. నెంబర్లు కేటాయించి ప్రభుత్వ ఆస్తులుగా గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రత్యేకంగా గ్రామ కంఠంలో వున్న ఆస్తులకు ఈ పథకం ద్వారా ఇళ్ళ యజమానులకు టైటిల్ వస్తుందని దీనిని గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు, గ్రామ ప్రముఖులు మొవ్వా వేణుగోపాల్, తుమ్మల దశరథరామయ్య, పంచాయితీ కార్యదర్శి పి. కృష్ణకాంత్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మందపాటి శ్యామల, సర్వేయర్ కె.తిరుపతయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ జె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి లో ఘనంగా ప్రపంచ దోమల దినోత్సవం

## డి. ఎమ్. హెచ్. ఓ డాక్టర్ లక్ష్మీ నరసయ్య, డి. ఎమ్. ఓ. రామచంద్ర రెడ్డి






రాయచోటి ఎల్లో సింగం

జిల్లా కేంద్రం రాయచోటి లోని శివ నర్సింగ్ కాలేజీ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ దోమల దినోత్సవం డి. ఎమ్. హెచ్. ఓ డాక్టర్ లక్ష్మీ నరసయ్య మరియు జిల్లా మలేరియా అధికారి రామచంద్ర రెడ్డిల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ప్రపంచ దోమల దినోత్సవం యొక్క ప్రాముఖ్యత పై నర్సింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా సర్ రోనాల్డ్ రాస్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుచు సర్ రోనాల్డ్ రాస్ అనే బ్రిటీష్ వైద్యులు 1897సంవత్సరములో మలేరియా వ్యాధి ఆడ అనాఫిలిస్ అనే దోమ ద్వారా వ్యాప్తి చెందుచున్నాదని తెలిపారు. మలేరియా పై వ్యతిరేకంగా జరుగుచున్న పోరాటం లో మన భారతదేశం లోని మన తెలుగు గడ్డ సికింద్రాబాద్ లోని మిలిటరీ క్యాంపు లో సర్ రోనాల్డ్ రాస్ కీలకమైన ఘట్టాన్ని ఆవిష్కరణ చేశారు అదేంటి అంటే ప్రపంచాన్ని వణికిస్తున్న మలేరియా అనే జ్వరానికి కారణం ప్లాస్మోడియ%శీ% అనే పరాణ్ణజీవి అనీ, ఈ పరాన్న జీవిని ఆడ అనాఫిలిస్ దోమ జీర్ణశయం లో గుర్తించి ప్రపంచానికి చాటి చెప్పాడు. అప్పుడు తెలిసింది అందరికి మలేరియా వ్యాధి దోమ ద్వారా వ్యాప్తి చెందుతాది అని. ఈ ఆవిష్కరణ కు గాను రోనాల్డ్ రాస్ కు 1902సంవత్సరము లో నోబెల్ బహుమతి వరించినది. ఆయన దోమ లో మలేరియా పరాన్నజీవిని కనిపెట్టిన రోజు ఆగష్టు 20.కావున ఆగష్టు 20వ తేదీని ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకుంటూ ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నాము. తద్వారా దోమల నియంత్రణ చేపట్టడం వల్ల మలేరియా కేసులను గణనీయంగా తగ్గించగలగుచున్నాము. శివ నర్సింగ్ కళాశాల డైరెక్టర్ భాస్కర్ మాట్లాడుచు మరింత సమాణమైన ప్రపంచం కొరకు మలేరియా పై వ్యతిరేకమైన పోరాటాన్ని వేగవంతం చేయండి అనే నినాదం ఈ సంవత్సరము యొక్క తీమ్ అని తెలిపారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు కీటకాల ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులను నియంత్రణ చేయడం లో మనకు దిషనిరద్దేశం చేసిన మహనీయుడు నేడు మానవాలి మనుగడకు ఆయన చేసిన కృషి చిరస్మరనీయం, అచంద్రర్కాము అన్నారు.అనంతరం విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. డి. ఎమ్. హెచ్. ఓ. డాక్టర్ లక్ష్మీ నరసయ్య ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం మరియు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. మలేరియా పై వ్యతిరేకమైన పోరాటాన్ని వేగవంతం చేయండి అనే నినాదం ఈ సంవత్సరము యొక్క తీమ్ అని తెలిపారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు కీటకాల ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులను నియంత్రణ చేయడం లో మనకు దిషనిరద్దేశం చేసిన మహనీయుడు నేడు మానవాలి మనుగడకు ఆయన చేసిన కృషి చిరస్మరనీయం, అచంద్రర్కాము అన్నారు.అనంతరం విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. డి. ఎమ్. హెచ్. ఓ. డాక్టర్ లక్ష్మీ నరసయ్య ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం మరియు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డి. ఎమ్. హెచ్. ఓ డాక్టర్ లక్ష్మీ నరసయ్య, డి. ఎమ్. ఓ. రామ చంద్ర రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ మహమ్మద్ రఫీ, బలరామ రాజు, సబ్ యూనిట్ అధికారి జయరాం, ఎమ్. పి. హెచ్. ఈ. ఓ. శ్రీనివాసులు నాయక్, ఎల్. టి. శివ, హెల్త్ అసిస్టెంట్లు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కంచికచర్ల ఎస్ ఐ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏరియా హాస్పిటల్ చైర్మన్




కంచికచర్ల ఎల్లో సింగం

కంచికచర్ల ఎస్ ఐ గా నూతన బాధితులు స్వీకరించిన పి విశ్వనాధ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఏరియా హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరావు తెలుగుదేశం సీనియర్ నాయకుడు కొండూరి వెంకట్రావు

## కంచికచర్ల ఎస్ ఐ ను మర్యాదపూర్వకంగా కలిసిన మహేష్




కంచికచర్ల ఎల్లో సింగం

కంచికచర్ల ఎస్ ఐ గా నూతన బాధితులు స్వీకరించిన పి విశ్వనాధ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎల్లో సింగం రిపోర్టార్ కొలగాని మహేష్

## నులిపురుగుల నిర్మూలనతో ఆరోగ్యం మెరుగు డిఎంహెచ్ఓ డా. భాస్కరరావు



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

నులిపురుగుల నిర్మూలనతో పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు అన్నారు. డీవార్మింగ్ కార్యక్రమంలో భాగంగా మాప్-అప్ కార్యక్రమాన్ని విక్రంపురం జెడ్.పి ఉన్నత పాఠశాలలో బుధవారం పరిశీలించారు. ఎన్.డి.డి రోజున ఎంతమంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసారు,ఇంకా ఎంతమందికి వేయాల్సి ఉంది, అందుకు గల కారణాలపై పాఠశాల,వైద్య సిబ్బందితో చర్చించారు. వేయబడని విద్యార్థులకు డిఎంహెచ్ఓ ఆల్బెండజోల్ మాత్రలు వేసి,సిబ్బందిచే వేయించారు. అనంతరం డాక్టర్ భాస్కరరావు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆల్బెండజోల్ మాత్రలతో విద్యార్థులు,పిల్లలకు ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాలెన్నో ఉన్నాయన్నారు. నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత నివారణ,పోషకాల గ్రాహ్యతకు దోహద విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసారు,ఇంకా ఎంతమందికి వేయాల్సి ఉంది, అందుకు గల కారణాలపై పాఠశాల,వైద్య సిబ్బందితో చర్చించారు. వేయబడని విద్యార్థులకు డిఎంహెచ్ఓ ఆల్బెండజోల్ మాత్రలు వేసి,సిబ్బందిచే వేయించారు. అనంతరం డాక్టర్ భాస్కరరావు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆల్బెండజోల్ మాత్రలతో విద్యార్థులు,పిల్లలకు ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాలెన్నో ఉన్నాయన్నారు. నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత నివారణ,పోషకాల గ్రాహ్యతకు దోహద పడి ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు.చదువుపై ఏకాగ్రతను,నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు.చేతులను ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ ఏడాది నుండి 19 ఏళ్ల వరకు జిల్లాలో 1,96,612 మందికి లక్ష్యంగా ఈనెల12 న నిర్వహించిన డీవార్మింగ్ కార్యక్రమంలో 95 శాతం పైగా ఆల్బెండజోల్ మాత్రలు వేయగా,వివిధ కారణాలతో ఇంకా వేయబడకుండా మిగిలిన వారికి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డీ వార్మింగ్ మాప్-అప్ కార్యక్రమంలో నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం దాదాపుగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ ఆర్బీఎస్కె డాక్టర్ టి. జగన్ మోహనరావు,ఇంచార్జి హెచ్ఎం ధనలక్ష్మి,వైద్య సిబ్బంది అనూష, నాగమణి,ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే మా లక్ష్యం వినతులు స్వీకారిస్తున్న మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్





రంపచోడవరం ఆగస్టు 20 (ఎల్లో సింగం ప్రతినిధి)
రాష్ట్ర రాజధాని విజయవాడలో మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రజలు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను ప్రజలు ఇచిన వినతులను మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్వీకరించారు ఈ సందర్బంగా రాష్ట్ర జి.సి.సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కష్టాలు కోరికలు నెరవేర్చడం టిడిపి ప్రభుత్వం భాద్యత అని ప్రజలు వివిధ సమస్యలపై వినతులు చేసి ఉన్నారానీ సంభందిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని కూటమి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరుగుతుంది అని దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలోనే గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సమస్య పరిష్కారానికి ఆయా శాఖల దృష్టికి ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను పంపిస్తున్నామని ఎప్పుడు ప్రజా సమస్యలపైనే తెలుగుదేశం పార్టీ దృష్టి పెడుతుందని అది ఒక్క విజన్ పరిష్కారానికి ఆయా శాఖల దృష్టికి ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను పంపిస్తున్నామని ఎప్పుడు ప్రజా సమస్యలపైనే తెలుగుదేశం పార్టీ దృష్టి పెడుతుందని అది ఒక్క విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుకే సాధ్యమని ప్రజా సమస్యలు పరిష్కారానికి వేదికగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఉంటుందని ఏ సమస్య ఉన్న నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తో కలిసే అవకాశం ఉంటుందని టిడిపి అనేది ప్రజల పార్టీ అని రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు మాజీ మంత్రివర్యులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు దువ్వరపు రామారావు తదితరులు పాల్గొన్నారు

## రెడ్డి సంక్షేమ సంఘం సౌజన్యం తో టి. బి. రోగులకు

### పౌష్టికాహార కిట్లు పంపిణీ - డాక్టర్ పవన్ కుమార్



కలికిరి (ఎల్లో సింగం ప్రతినిధి)
రెడ్డి సంక్షేమ సంఘం కలికిరి మండలం వారి సౌజన్యం తో కలికిరి మండలం లోని 15 మంది టి. బి. (క్షయ )వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహార కిట్లు మంగళవారం మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణం లో ఏర్పాటు చేసిన సమావేశం లో సభ్యులు గుట్ట పాలెం కృష్ణకుమారి దొరబాబు రెడ్డి, కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్ర ప్రధాన వైద్యులు డాక్టర్ పవన్ కుమార్, మేడి కుర్తి వైద్యులు డాక్టర్ కావ్య గంధ మరియు ఇతర సంఘ సభ్యులు పంపిణీ చేశారు. ఒక్కో పౌష్టికాహార కిట్ లో బెల్లం కేజీ, శనగ గింజలు అరకేజి, గోధుమ పిండి రెండు కేజీలు, రాగి పిండి కేజీ, ఆయిల్ అర లీటరు, కంది పప్పు అరకేజి, శనగలు అరకేజి మొత్తం రు 500/-విలువ గల సరుకులు ఒక నెలకు గాను ఇవ్వడం జరిగింది. ఇలా ఆరు నెలల పాటు ఇవ్వడం జరుగుతుంది అనీ రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు కృష్ణ కుమారి దొరబాబు రెడ్డి అన్నారు.డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుచు టి. బి. ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 2027సంవత్సరానికి టి. బి. రహిత భారత్ నిర్మించాడానికి రెడ్డి సంక్షేమ సంఘం ముందుకు రావడం చాలా సంతోషం అనీ టి. బి. రోగులు ఈ పౌష్టికహర కిట్టు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.. డాక్టర్ కావ్య గంధ మాట్లాడుచు దాతలు ఇలా ముందుకు వచ్చి పౌష్టికహర కిట్స్ అందచేయడం హర్షనీయమని అన్నారు.జబ్బు వచ్చిన తరువాత భాద పడికంటే వ్యాధి పట్ల అవగాహన కలిగి ముందు జాగ్రత్తలు పాటి%శీ%చడం ముఖ్యమని అన్నారు. ప్రతీ టి. బి. రోగి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి అని, వేళకు మందులు తినాలని అన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు ప్రతీ టి. బి. రోగి పౌష్టికాహర కిట్స్ వారు మాత్రమే ఉపయోగించుకోవాళన్నారు. స్వచ్ఛ%శీ%దంగా టి. బి. రోగులకు పౌష్టికాహర చేయూత రెడ్డి సంక్షేమ సంఘం ఇవ్వడం అభినందనీయమని ఇలా దాతలు ముందుకు వచ్చి టి బి. రోగులను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి మాట్లాడుచు ప్రస్తుతం టి. బి. వ్యాధికి అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స పూర్తిగా ఉచితంగా అన్ని ప్రభుత్వ అస్పటల్ లో ఉన్నాయని ఎవ్వరు కూడా ప్రయివేట్ హాస్పిటల్ కు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోరాదనీ అన్నారు.. ఈ కార్యక్రమం లో సి. హెచ్. ఓ. బాను ప్రియా, రేడియో గ్రాపర్ రమణ, సి. హెచ్. సి. సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు టి. బి. రోగులు, ప్రజలు పాల్గొన్నారు.

## రామన్నపేట ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతల మరమ్మత్తు కార్యక్రమంలో కూటమి నాయకులు



నందిగామ ఎల్లో సింగం
పట్టణ పరిధిలోని రామన్నపేట ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం మరమ్మత్తు పనులను దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి .ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్ గారు, కామ బాబురావు అచ్చి చిన్న బాబు గారు, ఇంజనీరింగ్ సెక్రటరీ జగదీష్ , కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి పథకంతో మహిళల్లో ఆనందం న్యాయవాది కురగంటి రాంబాబు



నందిగామ: ఎల్లో సింగం
మహిళలు ఆర్థిక స్వావలంబన కోసం కూటమి ప్రభుత్వం తెచ్చిన స్త్రీ శక్తి పథకం సూపర్ హిట్ అయిందని స్త్రీ శక్తి పేరుతో ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని కూటమి ప్రభుత్వము అమలు చేయడంపై మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ మరియు న్యాయవాది కురగంటి రాంబాబు అన్నారు ఈ సందర్భంగా పాత్రికేయులతో రాంబాబు మాట్లాడుతూ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకుంటున్నారని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం అమలు చేసి స్త్రీ శక్తి పథకం ప్రారంభించడం మహిళలు ఎంతో సంతోషంగా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారని మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం అమలు చేసి స్త్రీ శక్తి పథకం ప్రారంభించడం మహిళలు ఎంతో సంతోషంగా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### కారం సురేష్ బాబు ఉపసర్పంచ్



రంపచోడవరం ఆగస్టు 20 (ఎల్లో సింగం ప్రతినిధి):
అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ రంపచోడవరం మండలం ఫోక్స్ పేట పంచాయతీ కే. ఎర్రం పాలెం ప్రాథమిక పాఠశాల, ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల కారం సురేష్ బాబు ఉప సర్పంచ్ సందర్శించి టీ.డీ, స్పెషల్ డ్రైవ్ వ్యాక్సిన్ వివరాలు అడగగా 43 మంది 10 సంవత్సరాలు మరియు 16 సంవత్సరాలు పిల్లలకు గాను 20 మంది పిల్లలకు టీ.డీ ఎలక్షన్ వేయడం జరుగుతుందని అదేవిధంగా 220 మంది పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించగా 9 మంది పిల్లలకు కళ్ళజోళ్ళు కొరకు పై స్థాయికి పంపించడం జరిగిందని కంటి సహాయక వైద్యులు శ్యాం కుమార్ తెలియజేయగా హిమోగ్లోబిన్ శాతంతో బాధపడుతున్న పిల్లల గురించి అడగగా 7% పర్సెంట్ ఎబో 13% బిలో అందరి పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారని తెలియజేయడం జరిగింది. సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాల ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని పిల్లలకు గోరువెచ్చని త్రాగునీళ్లు అందించాలని సంబంధిత సిబ్బందికి కారం సురేష్ బాబు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, వార్డెన్, కంటి సహాయక వైద్యులు, ఏ.ఎన్.ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# పి ఏ సి ఎస్ ఛైర్మన్ ప్రమాణస్వీకారోత్సవం

- రైతుల అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా పనిచేసి సొసైటీని ఆర్థికంగా బలోపేతం చేయాలి
- కృష్ణమహంతిపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గం





విజయనగరం, శృంగవరపుకోట
ఎల్లోసింగం ప్రతినిధి

శృంగవరపుకోట:- ఎస్.కోట మండలం కృష్ణమహంతిపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి, డి సి ఎమ్ ఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ నూతనంగా ఎన్నికైనా ఛైర్మన్ మేడపురెడ్డి శ్రీను, డైరెక్టర్లు ఇందుకూరి శ్రీనివాసరాజు, పెంటకోట రమణబాబుని దుశాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఎస్.కోట మండలం రాజీపేటలో గల కో-ఆపరేటివ్ కార్యాలయంలో ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ "మేడపురెడ్డి శ్రీను కృష్ణమహంతిపురం పీఏసీఎస్ ఛైర్మన్ ఎస్.కోట మండలం రాజీపేటలో గల కో-ఆపరేటివ్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ "మేడపురెడ్డి శ్రీను కృష్ణమహంతిపురం పీఏసీఎస్ ఛైర్మన్ గా ప్రమాణస్వీకారం చేస్తున్నందున వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానని రైతుల అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా పనిచేసి సొసైటీని మరింత ఆర్థికంగా బలోపేతం చేయాలని, రైతుల శ్రేయస్సు కొరకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎరువులు, విత్తనాలను రైతులకి అందుబాటులో ఉండేవిధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్,మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, ప్రధాన కార్యదర్శి జూత్తాడ రామసత్యం, జెడ్పిటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, ఎంపీటీసి గొంప తులసి,సర్పంచులు ఆదారి మహేష్, గనివాడ సన్యాసి నాయుడు,లగుడు ఎర్నయుడు మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి చిన్నారి ప్రాణాలకు అండగా

## నిలబడిన తపాలా శాఖ ఉద్యోగులు

- స్వచ్ఛందంగా వెళ్లి రక్తదానం చేసిన పోస్టల్ డిపార్ట్మెంట్ శ్రీనివాస్
- మేము కూడా రక్తదానం చేస్తామంటూ ఫోన్లు చేసిన పలువురు తపాలా శాఖ ఉద్యోగులు..
- నేను సైతం అంటూ రక్తదానం చేసిన మెడికల్ ఎంప్లాయి సునీల్



విజయవాడ ఆగస్టు :20: ఎల్లో సింగం న్యూస్

గన్నవరం నుండి విజయవాడ రమేష్ ఆసుపత్రికి వచ్చి బ్లడ్ ఇస్తానంటూ ఫోన్ పే ద్వారా డబ్బులు తన ఖాతాలో వేయించుకుని ఒక ఘనుడు మొహం చాటేస్తే, విజయవాడ పోస్టల్ ఉద్యోగి మణికంఠ బ్లడ్ కావాలని పెట్టిన పోస్ట్ చూసి మేమిస్తామంటూ పదుల సంఖ్యలో పోస్టల్ శాఖ ఉద్యోగులు ఫోన్లు చేశారు. స్వచ్ఛందంగా ఆసుపత్రికి వచ్చి రక్తదానం చేసి వెళ్లారు. విషయంలోకి వెళ్తే నా తమ్ముడి కుమార్తెకు (2వ నెల) అత్యవసరంగా గుండె బైపాస్ ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలుపగా, %దీంజవ% బ్లడ్ కావాలని "మన అవనిగడ్డ బ్లడ్ డోనార్స్" గ్రూప్ లో పోస్ట్ చేయడం జరిగింది. ఆ పోస్టును మరికొందరు మరిన్ని వాట్సాప్ గ్రూప్ లలో పోస్ట్ చేయగా, కిల్లంశెట్టి నిరంజన్ అనే వ్యక్తి 9966063033 నంబర్ నుండి ఫోన్ చేసి తనది గన్నవరం అని, పెట్రోల్ కి డబ్బులు పంపితే నేను వచ్చి బ్లడ్ ఇస్తానని చెప్పాడు. అత్యవసర సమయంలో వేరే మార్గం లేక అతనికి ఫోన్ పే ద్వారా 300/- రూపాయలు వేసాను. నేను కారులో వస్తున్నాను ఇంకొక 300/- రూపాయలు వేయమని అడిగితే వేసాను. దానిని తృప్తి చెందని నిరంజన్ మా తమ్ముడికి ఫోన్ చేసి మరొక 500/- రూపాయలు పంపమని అడిగాడు. ఇంకా అతనిపై డౌట్ వచ్చి డబ్బులు పంపలేదు. తర్వాత అతనికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాధానం ఇవ్వకుండా మొహం చాటేశాడు. బ్లడ్ ఇస్తానని నిన్న ఫోన్ చేసిన మరొక వ్యక్తి కూడా ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఇంతలో విజయవాడలో రక్తదాతలను ఏర్పాటుచేసే మరొక గ్రూప్ ఆర్గనైజర్ కి ఇలా జరిగింది అని విషయం మెసేజ్ ద్వారా తెలియపరచగా, ఎవరైనా ఇద్దరు రక్తం ఇచ్చేవాళ్లను తన దగ్గరకు పంపితే, మాకు కావాల్సిన %దీంజవ% బ్లడ్ డోనార్స్ ని పంపుతామని, డోనార్స్ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆపరేషన్ కి తక్కువ సమయం ఉండటం వలన ఇప్పటికిప్పుడు వేరే ఇద్దరు డోనార్స్ ని తీసుకుని రావడం కష్టం అని చెప్పగానే, వారు కూడా సమాధానం చెప్పకుండా ఆగిపోయారు. కానీ సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న విజయవాడ పోస్టల్ డిపార్ట్మెంట్ వారు పదుల సంఖ్యలో , కస్తూరి విజయ్ ఫోన్లు చేసి మేముస్తామని ముందుకు వచ్చారు. అప్పటికి విజయవాడ గుణదల సెంటర్ నుండి మెడికల్ డిపార్ట్మెంట్ లో పనిచేసే ఎం.సునీల్ కుమార్ వచ్చి బ్లడ్ ఇచ్చారు. ఆ తర్వాత మాకు కావాల్సిన బ్లడ్ 1 యూనిట్ మాత్రమే. ఆ యూనిట్ బ్లడ్ విజయవాడ కృష్ణలంక తపాలా శాఖలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ %ూ/శీ ఝూవీ+, ్చూా జఱతీఎశ్రీవ% ఆఫీసర్ గా పనిచేస్తున్న కర్పూరపు శ్రీనివాస్ ఇచ్చారు. సోషల్ మీడియా లో వచ్చిన పోస్ట్ చూసి వెంటనే స్పందించి స్వచ్ఛందంగా ఆసుపత్రికి వచ్చి పాపకు రక్తదానం చేసిన పోస్టల్ శాఖ ఉద్యోగులకు, సునీల్ కుమార్ , కస్తూరి విజయ్ కుమార్ పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతున్నాను. దయచేసి ఎవరూ కూడా ఆపదలో ఉన్న వారి దగ్గర డబ్బులు దోచుకుని, వారిని మోసం చేయొద్దు. ఇప్పటివరకు చాలామందికి అలా జరిగిందని నాకు చెప్పారు. ఈరోజు నేను ప్రత్యక్షంగా అనుభవించాను. ఇమ్మడిశెట్టి వెంకట్ మన అవనిగడ్డ బ్లడ్ డోనార్స్

# దస్తావేజులు ప్రకారం

## రీ సర్వే చేసిన మాఊరి భూములకు సర్వే రాళ్లు వెయ్యాలని కోరుతున్న రైతులు



ముదినేపల్లిఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

దస్తావేజులు ప్రకారం - రీ సర్వే చేసిన మాఊరి భూములకు సర్వే రాళ్లు వెయ్యాలని కోరుతున్న రైతులు ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామంలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా భూమి వివాదాలు నిర్మూలించి రైతులకు న్యాయం జరిగేలా సమగ్ర భూ సర్వే కార్యక్రమం అమలుపరచి బ్రిటీష్ పరిపాలనలో వున్న రికార్డులను అనుసరిస్తూ, ప్రస్తుతము డిజిటల్ ఆన్లైన్ రికార్డులలో రైతులకు చెందిన భూమి,ప్రభుత్వం ద్వారా హక్కులు పొందిన భూ యజమానికి మేలు చేయటానికి,అక్రమ అక్రమణలు, నివారించటానికి ఆన్లైన్ లో పొందుపరచుటకు జరిగిన రీసర్వే లో ప్రభుత్వం వారు పంపించిన సర్వే రాళ్లు ఇక్కడే వున్నాయని, సర్వే అధికారులు గ్రామంలో జరిగిన రీ సర్వే చేసినచో ప్రభుత్వం వారు ఇచ్చిన సర్వే రాళ్లు వేయించినచొ మరి ఈ సర్వే రాళ్లను అధికారులు ఎందుకు వేయించలేదని ఆవేదనని వ్యక్తపరిచారు, గ్రామంలో గల అన్ని పొలాల్లోను అధికారులు సర్వే చేసిన ప్రకారముగా వేయించిన సర్వే రాళ్లు పరిశీలించాలని, ప్రతి ఒక్క రైతుభూమిని సర్వే చేసినట్టుగాను,సర్వే రాళ్లు వేసినట్టుగాను సరిహద్దుదారులతొ సంతకాలు తీసుకోవాలని, అక్రమ అక్రమణ దారుల చేరనుండి రైతులుకు న్యాయం చేయించేందుకు చర్యలు తీసుకోవాలని, గ్రామంలోని రికార్డులలొ తప్పుగా నమోదు చేశారని, నిజమైన రైతులకు అన్యాయం జరిగిందని, రైతులకు తెలియచేసి వారి, వారి భూయాజజమాన్య దస్తావేజులు ప్రకారంగా అధికారులు సర్వే చేసి యుండలేదని, అధికారులుకి అనుకూలంగా అధికార కార్యాలయం లోని రికార్డులను అనుసరించినారని, సంభందం లేని వ్యక్తులు పేర్లును,ఆధార్ లను నమోదును కొన్ని సందర్భాలలో నమోదు చేశారనే విషయంపై గతంలో చల్లగుళ్ల వెంకటరమణ అనే నేను ఫిర్యాదు చేయగా ఏం.అర్.ఓ.అధికారి రెవెన్యూ శాఖాధి కారులతో వచ్చి ఫిర్యాదును పరిష్కరిస్తామని, రీసర్వే జరిపించి అందరికి వారి వారి పత్రాలు ప్రకారంగా కొలతలు వేయించి సర్వే రాళ్లు వేయిస్తామని చెప్పి సుమారు రెండు సంవత్సరాలు ఐయిందని ఈరోజు వరకు అధికారులు రీ సర్వే చేయించలేదని , త్వరితగతిన విచారణ జరిపి మరళా రీ సర్వే చేసి ప్రభుత్వం వారు ఇచ్చిన సర్వేరాళ్ళను ఏర్పాటు చేయించి అక్రమ అక్రమణ దారులను రికార్డులలో తొలగించి ప్రభుత్వం భూమి యజమాని పేర్లును రికార్డులలో పొందు పర్చాలని కోరుతున్నానన్నారు, ఈకార్యక్రమంలో గ్రామంలోని, పల్లపోతు సత్తిరాజులు, రైతులు, పాల్గొన్నారు.

# ఎల్.టీ ఎస్ .రవి కిరణ్ ను అభినందించిన ప్రభుత్వ విప్

నందిగామ ఎల్లో సింగం

ఏరియా హాస్పిటల్ నందిగామ కు ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ అవార్డు అందుకున్న ఎల్.టీ ఎస్ .రవి కిరణ్ ను ప్రభుత్వ విప్ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వారు శాలువా కప్పి అభినందించారుఈ కార్యక్రమంలో తంగిరాల సౌమ్య మాట్లాడుతు రోగులకు ఛైర్మన్ వేపూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఇదేవిధంగా మంచి సేవలు చేస్తూ అన్ని విభాగాల్లో మన జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మన దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ కు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.



YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in